
ప్రజాశక్తి
శనివారం 1 మార్చి 2025
8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



అరకొర కేటాయింపులే

- ప్రకాశం దిగువన రెండు బ్యారేజీలకు నిధులు నిల్
- రహదారుల విస్తరణ భూ సేకరణకు రూ.100 కోట్లు
- కృష్ణా డెల్టా అభివృద్ధికి రూ.18.73 కోట్లు
- డెల్టా మినీ ప్రాజెక్టులకు రూ.71.29 కోట్లు
- విజయవాడ మెట్రోకు రూ.50 కోట్లు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని పలు ప్రాజెక్టులు, పథకాలకు అరకొరగానే కేటాయింపులు జరిగాయి. ప్రకాశం బ్యారేజీకి దిగువన మరో రెండు బ్యారేజీలు, పలు డ్రెయిన్లపై అవుట్‌ఫాల్ స్లూయిజ్ల నిర్మాణానికి ఎటువంటి కేటాయింపులు చేయలేదు. డెల్టా ఆధునీకరణ ప్రస్తావన ఎక్కడా కనిపించ లేదు. కృష్ణా డెల్టా అభివృద్ధికి రూ.18.73 కోట్లు, కృష్ణా డెల్టా మినీ ప్రాజెక్టులకు (డ్రెనేజి వ్యవస్థకు) రూ.71.29 కోట్లు, డామ్‌ల నిర్వహణకు 3.83 కోట్లు కేటాయించింది. ఎన్‌టిఆర్ జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్లకు రూ.82 లక్షల మేర కేటాయింపులు జరిగాయి. బందరు పోర్టు నిర్మాణం, గన్నవరం విమానాశ్రయం, జలజీవన్ మిషన్ తదితర ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇవ్వాల్సిన నిధులను బడ్జెట్లో చూపింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయింపులు చూపింది.

ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణాజిల్లా చోడవరం, బండికోళ్లలంకల వద్ద రెండు బ్యారేజీల నిర్మాణానికి గతంలో రూ.4,300 కోట్లతో అంచనాలు రూపొందించారు. కృష్ణానదికి 15 లక్షల క్యూసెక్కుల వరకు వరద ఉధృతి వచ్చినా తట్టుకునేలా ఈ బ్యారేజీల డిజైన్లను (మిగతా 2లో)

బడ్జెట్‌పై ప్రముఖుల అభిప్రాయాలు 2లో

ఎంఎల్‌సి ఎన్నికల్లో దౌర్జన్యాలకు పాల్పడిన

టిడిపి నేతలపై చర్యలు తీసుకోవాలి

- డిఆర్‌ఒ, తహశీల్దార్లకు సిపిఎం, ప్రజా సంఘాల వినతి • వన్‌టౌన్‌లో ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ

ఎంఎల్‌సి ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం వన్‌టౌన్లో తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి తదితరులు మాట్లాడారు. అనంతరం డిఆర్‌ఒకు, తహశీల్దారుకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డివి కృష్ణ మాట్లాడుతూ గాంధీజి మునిసిపల్ హైస్కూల్, మైలపల్లి పోలీసు మునిసిపల్ ఉన్నత పాఠశాల, ఆర్టీసి ట్రైనింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన 15 పోలింగ్ కేంద్రాల్లో టిడిపికి చెందిన బుద్దా వెంకటన్న నేతృత్వంలో ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు



డిఆర్‌ఒకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నేతలు డివి కృష్ణ, సత్యబాబు

దొంగ ఓట్లు వేసే ప్రయత్నాలు చేశారన్నారు. గాంధీజి మునిసిపల్ హైస్కూల్‌లో 82, 83, 83ఎ, 86, 87, 88 పోలింగ్ బూత్‌లలోకి టిడిపి నాయకులు డుండీ రాకేష్, ఎంఎస్‌బేగ్, ఎండి ఫతావుల్లా, మరో పది మంది నాయకులు విధి నిర్వహణలో ఉన్న సిఐను నెట్టేసి, పోలింగ్ కేంద్రాల్లోకి చొరబడి పిడిఎఫ్ అభ్యర్థికి చెందిన ఏజెంట్లను (మిగతా 6లో)

ఎన్నికల కోడ్ ఉండగా ప్రజాభిప్రాయ సేకరణ ఎలా ?

- రామ్‌కో సిమెంట్స్ మైనింగ్ విస్తరణపై సిపిఎం ప్రశ్న
- గత హామీలను అమలు చేయని యాజమాన్యం
- మైనింగ్‌కు అనుమతి వద్దని డిమాండ్



మాట్లాడుతున్న సిపిఎం పట్టణ, మండల కార్యదర్శి నాగమణి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమలులో ఉండగా, రామ్ కో సిమెంట్స్ మైనింగ్‌పై ప్రజాభిప్రాయ సేకరణ ఎలా జరుపుతారని సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి ప్రశ్నించారు. దీనికి ఎన్నికల కోడ్ వర్తించదా అని ప్రశ్నించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం జయంతిపురం సమీపంలోని ది రామ్ కో సిమెంట్స్ లిమిటెడ్ వారి జయంతిపురం ఈస్ట్ బండ్ లైమ్ స్టోన్ మైన్ నుండి సాలీనా 1.20 మిలియన్ టన్నుల సున్నపురాయి తవ్వకాలకు సంబంధించి శుక్రవారం కాలుష్య నియంత్రణ మండలి వారు ప్రజాభిప్రాయ సేకరణ జరిపారు. కాలుష్య నియంత్రణ మండలి ఇఇ పి.శ్రీనివాసరావు నేతృత్వంలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమోజు నాగమణి మాట్లాడుతూ రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీకి మైనింగ్ తవ్వకాలకు అనుమతిస్తే భూగర్భ జలాలు కలుషితం అవుతాయని, చుట్టు పక్కల గ్రామాల్లో కాలుష్యం మరింత పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇక్కడ భూమి అనేది కనిపించదన్నారు. మైనింగ్ తీసిన గోతుల్లో మనుషులు, జంతువులు పడి చనిపోయే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల కొత్తగా మైనింగ్ అనుమతులు ఇవ్వొద్దని అన్నారు. ఫ్యాక్టరీల అభివద్ధికి తాము వ్యతిరేకం కాదన్నారు. గత ప్రజాభిప్రాయ సేకరణలో ఈ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని, సమీప గ్రామాల్లో ఎంతో మంది నిరుద్యోగులు ఉన్నారని తాము ఆ ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వాధికారుల దష్టికి తీసుకెళ్లామన్నారు. అయితే వాటిని ఇప్పటి వరకు పరిష్కరించలేదన్నారు. ఫ్యాక్టరీ సమీప గ్రామాల్లో ఎంత మంది నిరుద్యోగులు ఉన్నారో సర్వే చేయాలని అప్పట్లో కలెక్టర్ ఆదేశించినా యాజమాన్యం (మిగతా 2లో)

నేటి నుండి ఇంటర్ పరీక్షలు

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి. - ఎడ్యుకేషన్ (విజయవాడ), కలెక్టరేట్ (కృష్ణా)

ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశారు. మార్చి 1 నుండి మొదటి సంతవ్సరం, 3వ తేదీ నుండి ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్నాయి. మార్చి 20వ తేదీ వరకు జరుగుతాయి. పరీక్షలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయి. ఎన్‌టిఆర్ జిల్లాలో 103 కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులు 40,008 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 37,979 మంది ఉన్నారు. వొకేషనల్ కోర్సు పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 1202 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1083 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షల నిర్వహణకు 103 మంది చీఫ్ సూపరెంటెండ్లు, 103 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లను నియమించారు. పర్యవేక్షించేందుకు నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను, మూడు సిట్టింగ్ స్కెడ్ బందాలను ఏర్పాటు. పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణకు విజయవాడలోని ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సివిఆర్ కళాశాలలో కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కృష్ణాజిల్లాలో జిల్లాలో ప్రభుత్వ,ఎయిడెడ్, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలు 55, ప్రైవేట్ జూనియర్ కళాశాలు 114, మొత్తం 169 కళాశాలల పరిధిలో జనరల్, ఒకేషనల్ కోర్సులకుగాను మొత్తం మొదటి సంవత్సరం విద్యార్థులు 24,557 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 20,873 మంది పరీక్షలు రాయనున్నారు. జిల్లాలో 63 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా



కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రూరల్ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుటకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశారు.

పోరాటయోధుడు శీలం ప్రకాశరావు

... వార్త 5లో

ఎఎన్‌ఆర్‌కు గుడివాడతో విడదీయలేని బంధం

సినీ హీరో సుమంత్

... వార్త మెయిన్‌లో

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల కోడ్ ఉండగా ప్రజాభిప్రాయ సేకరణ ఎలా?

పట్టించుకోలేదన్నారు. మైనింగ్ తీసిన ప్రాంతాల్లో పచ్చదనం ఉండేలా చెట్లు పెంచుతామని యాజమాన్యం చెప్పినా అమలు చేయలేదన్నారు. ప్రస్తుతం ఏడాదికి 12 లక్షల టన్నుల మైనింగ్ తీసేందుకు యాజమాన్యం వారు ప్రభుత్వ అనుమతులు కోరారని, అయితే ఇప్పటికే చాలా మైనింగ్ భూములను ప్రభుత్వం ఇచ్చిందని గుర్తుచేశారు.

జగ్గయ్యపేటలో కళాశాలను ఏర్పాటు చేసి సిమెంట్ టెక్నాలజీ కోర్స్ పెట్టాలి

జనసేన ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను

జనసేన పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాంతంలో రామ్ కో సిమెంట్స్ వారు ఒక కళాశాలను ఏర్పాటు చేసి సిమెంట్ టెక్నాలజీ కోర్స్ వంటివి పెడితే ఈ ప్రాంతం అభివృద్ధి చెంది యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. రామ్‌కో సిమెంట్స్ ఆధ్వర్యాన జగ్గయ్యపేట నియోజకవర్గంలో లక్ష మొక్కలు నాటి పెంచే బాధ్యత తీసుకోవాలని కోరారు.

మైనింగ్ తవ్వకాల్లో నిబంధనలు గాలికి

సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ మైనింగ్ తవ్వకాల్లో నిబంధనలు గాలికి వదిలేశారన్నానరు. రాంకో యాజమాన్యం వారు జగ్గయ్యపేట ప్రాంతంలో సిఎస్ఆర్ నిధుల నుండి పేదలకు గృహాలు నిర్మించాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలన్నారు. ఈసందర్భంగా ఫ్యాక్టరీ సమీప గ్రామాల ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. రామ్ కో సిమెంట్స్ యూనిట్ అడ్మిన్, అకౌంట్స్ ఫరూక్ మహమ్మద్ మాట్లాడుతూ తమ ఫ్యాక్టరీ యాజమాన్యం గతం 38 ఏళ్లుగా సమీన గ్రామాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి అంశాన్ని మినిట్స్ రూపంలో పొందుపరిచి ప్రభుత్వానికి తెలియజేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో నందిగామ ఆర్‌డిఒ కె.బాలకృష్ణ, పర్యావరణ ఇంజనీర్ పి.శ్రీనివాస రావు, సిపిఎం నాయకులు కోట కష్ణ, కోటా రవికుమార్, దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన లింగారావు, సిపిఐ జిల్లా, స్థానిక నాయకులు బుట్టి రాయప్ప, అంబోజి శివాజీ, జె.శ్రీనివాసరావు, రామ్ కో సిమెంట్స్, ఎన్‌జిఒ సంఘాల ప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, సమీప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బడ్జెట్‌పై ప్రముఖుల అభిప్రాయాలు

అభివృద్ధి, సంక్షేమానికి ఊతం : మంత్రి కొల్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర పునర్నిర్మాణం, అభివద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి. ఎన్నికల మేనిఫెస్టో అమలే లక్ష్యంగా ఉంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పింఛన్లకు బడ్జెట్ కేటాయింపులు అభినందనీయం. ప్రధానంగా బడుగు బలహీనర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం సంతోషంగా ఉంది. సారా రహిత రాష్ట్రమే లక్ష్యంగా చేపట్టిన నవోదయం 2.0కు ప్రత్యేకంగా నిధుల కేటాయింపు హర్షణీయం.

పలు ప్రాజెక్టుల విస్మరణ

డి.వి.కృష్ణ, వై.నరసింహారావు, సిపిఎం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కార్యదర్శులు

పలు ప్రాజెక్టులను విస్మరించారు. కృష్ణాడెల్టా ఆధునీకరణకు నిధుల కేటాయింపు లేదు. ఎన్‌టిఆర్ జిల్లాలో ఎంతో ముఖ్యమైన కిడ్నీ బాధితుల సమస్యల పరిష్కారానికి నిధుల ఊసే లేదు. కిడ్నీ ప్రభావిత గ్రామాలకు మంచినీటి సరఫరా ప్రాజెక్టు పూర్తికి, బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు కేటాయింపులు లేవు. రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపులు చేయలేదు. మెట్రోకు అరకొరగా నిధులు కేటాయించారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్

కేశినేని శివనాథ్, విజయవాడ ఎంపి

రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉంది. అభివృద్ధికి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇచ్చారు. పేదలతో పాటు మధ్యతరగతి వర్గాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి.

విజయవాడ అభివృద్ధికి నిధులు శూన్యం

రాయన భాగ్యలక్ష్మీ, విజయవాడ మేయర్

రాష్ట్ర బడ్జెట్‌లో విజయవాడను పూర్తిగా విస్మరించారు. ప్రజారోగ్య విభాగంలో పని చేస్తున్న ఆప్కాస్ వర్కర్స్ విధానానికి రద్దు చేయడం వల్ల కార్మికుల వేతనాల భారం విఎంసిపై పడే ప్రమాదం ఉంది. అనేక అభివృద్ధి పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఈ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయింపులు చేయలేదు.

బడ్జెట్‌తో ఒరిగేదేమీ లేదు

మల్లాది విష్ణు, వైసిపి సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త

ఈ బడ్జెట్ వల్ల ప్రజలకు ఒరిగిందేమి లేదు. అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసిన బడ్జెట్. మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని చెప్పి, ఈ బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదు. మూడు వేల నిరుద్యోగ భృతి, ఉచిత బస్సుల ఊసే లేదు. లక్ష కోట్లు అప్పులు తెచ్చిన కూటిమి ప్రభుత్వం ఆ నిధులను ఏం చేసిందో చెప్పాలి.

అంకెల గారడీ బడ్జెట్

జి.కోటేశ్వరరావు, సిపిఐ విజయవాడ కార్యదర్శి

అంకెల గారడీ బడ్జెట్ వల్ల నగర ప్రజలకు ఒరిగేదేమి ఉండదు. అన్ని తరగతుల ప్రజలను మోసం చేసిన బడ్జెట్ ఇది. నిరుద్యోగ భృతి లేదు. ముఖ్యంగా విజయవాడ నగరాభివృద్ధికి ఒక్క పైసా నిధులు కూడా కేటాయించలేదు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోలేదు.

అరకొర కేటాయింపులే

రూపొందించారు. అసంపూర్తిగా ఉన్న డెల్టా ఆధునీకరణ పనులకు రూ.600 కోట్లు అవసరమని అంచనా వేశారు. అయితే ఈ రెండు కీలక ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయింపులు జరపలేదు. బుడమేరు పరీవాహక ప్రాంతాలను ముంపు బారినుండి రక్షించేందుకు కరకట్టలను పటిష్టపరచాల్సి ఉంది. ఈ క్రమంలోనే కృష్ణా డెల్టా తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లో సాగునీటి కాల్వలు, డ్రయినేజీల పనులకు రూ.300 కోట్లు కేటాయించారు. బుడమేరు వరద ముంపు నివారణ పనులకు వీటిలో ఎంత కేటాయిస్తారనేది చూడాలి. రహదారుల విస్తరణలో భాగంగా భూ సేకరణకు మరో రూ.100 కోట్లు కేటాయించారు. కృష్ణాజిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో జలజీవన్ మిషన్ ప్రాజెక్టు పనులు పూర్తిచేసేందుకు రూ.6,093 కోట్లతో అంచనాలు రూపొందించారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణానికి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.3,500 కోట్లు రుణం అందించింది. ఈ రెండు ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంటును రాష్ట్ర బడ్జెట్లో చూపారు. గన్నవరం విమానాశ్రయ విస్తరణకు గతంలో ప్రభుత్వం భూ సమీకరణ జరిపింది. రైతులు, నిర్వాసితులకు కౌలు చెల్లింపులు, వారికి కేటాయించిన ప్లాట్ల అభివృద్ధికి కొద్దిమేర నిధులు కేటాయించింది. విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు డిటైల్ ప్రాజెక్టు (డిపిఆర్) పూర్తి చేసి కేంద్రానికి పంపారు. గన్నవరం - విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ (పిఎన్‌బిఎస్), పెనమలూరు - విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ రూట్లలో 91 ఎకరాల మేర భూ సేకరణ చేస్తామని అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకటించింది. అత్యంత ఖరీదైన మెట్రో కారిడార్ల ప్రాంతంలో భూ సేకరణకే రూ.200 కోట్లకుపైగా అవసరం అవసరమవుతాయని అంచనా. కానీ బడ్జెట్లో కేవలం రూ.50 కోట్లు మాత్రమే కేటాయించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మత్స్యకార భరోసాతోపాటు మరికొన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం గత ఏడాది నిలిపివేసింది. ఈ ఏడాది ఈ పథకాల కొనసాగింపునకు బడ్జెట్ కేటాయింపులు చేశారు.

ప్రకటన

నా క్లయింటు మరియు కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయితీ ఏరియాలోని పాత స్టేట్ బ్యాంక్ వెనుక, డోర్ నెం. 3-317-ఎ కావురస్తురాలు అబ్దుల్ రియాజ్ అహమ్మద్ బాషా గారి భార్య షబినా సుల్తానా బేగం అనువారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియ చేయునది ఏమనగా-

నా క్లయింటు పేర ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ది.13-05-2019న దస్తావేజు నెం. 1832/2019 గా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు ఒరిజినల్ ఫోటోస్టాట్ తీయించుకొను నిమిత్తం ది.21-02-2025న ఉదయం సుమారు గం.11-00ల సమయంలో పాత స్టేట్ బ్యాంక్ బజారు నుండి కాటూరు రోడ్ సెంటర్కు వెళ్లు చుండగా దారి మధ్యలో ఎక్కడో పోయినది. సదరు దస్తావేజు కొరకు ఎంత వెదికిననూ దొరకలేదు. కావున పై తెల్పిన విక్రయ దస్తావేజు నెం. 1832/2019రు ఒరిజినల్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నా అడ్రస్సుకు గాని లేక పై తెల్పిన నా క్లయింటు అడ్రస్సుకు గాని అందచేయ వలసినది లేదా నా సెల్ నెంబరుకు ఫోన్ చేయవలసినదిగా కోరుచున్నాను.

వుయ్యూరు
ది.28-02-2025

ఇట్లు
నన్నం సుదర్శనరావు
గుర్రాల లక్ష్మినారాయణ
న్యాయవాదులు :: ఉయ్యూరు
సెల్ నెం. 99594 84330, 83281 27725

గ్రామపంచాయతీ కార్యాలయం, బొబ్బిళ్ళపాడు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. ఎ/03/2025 **తేది : 28-2-2025**

ఎన్‌టిఆర్ జిల్లా, చందర్లపాడు మండలం, బొబ్బిళ్ళపాడు గ్రామపంచాయతీ పరిధిలో 2025-26 సంవత్సరానికి అనగా ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు ది. 4-3-2025 తేదీ ఉదయం 10-00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరిచబడి అదేరోజు మధ్యాహ్నం 1-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు షరతులకు ఈ కార్యాలయం పనిచేయు వేళల్లో తెలుసుకొన గలరు.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు
	పారిశుధ్య నిర్వహణకు - 2 (ఇద్దరు) ఎలక్ట్రీషియన్ - 1 (ఒకరు) త్రాగునీటి సరఫరా - 1 (ఒకరు)	ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు	2000/-

సం/- జి.రామమోహనరెడ్డి
సర్పంచ్
గ్రామపంచాయతీ, బొబ్బిళ్లపాడు

సం/- ఎం.సాయిరాం
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, బొబ్బిళ్లపాడు.

IN THE COURT OF THE DISTRICT JUDGE, KRISHNA,MACHILIPATNAM
ORIGINAL SUIT NO. 66 of 2016

Between:
Goriparthi Raj Venkateswara Yada & another ....Plaintiffs
And
Vemuri Lakshmi Nageswara Rao (DIED) & others .... Defendants

To, 4th Defendant
Donepudi Vijaya Lakshmi, W/o Subba Rao, D/o late Lakshmi Nageswara Rao, R/o. D.No.20/68, new APHB Colony, Machilipatnam.

Please take notice that the above suit filed against you and others in the above court is posted to 27.03.2025 for your appearance. Appear in person or through Advocate on 27.03.2025 by 10.30 AM before the above court. Else the matter will be decided in your absence.

Machilipatnam,
Date:1-3-2025

G.Srinivas,
Advocate for Plaintiffs
Machilipatnam.

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
O.S.No.237/2022

కొణిదెల చెన్నకేశవులు వగైరాలు .. వాదులు
వర్సెస్
రావులకోళ్ళు లలిత కుమారి వగైరాలు.. ప్రతివాదులు

5వ ప్రతివాది:-
D5) రావులకోళ్ళు కేశవ కళ్యాణ్,
తండ్రి సుబ్రమహేశ్వరరావు,
R/o డోర్ నెం.8/274-B2 శ్రీరామ్ పురం,
గుడివాడ గ్రామం, గుడివాడ మండలం, కృష్ణాజిల్లా.

పై నంబరున వాదులు మీపై దావా పరిహార నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ:19-03-2025 నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30గంటలకు స్వయంగా గానీ, లాయర్ గారి ద్వారా గానీ పైకోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియచేసుకొనగలరు. లేని యెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియచేయడ మైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది: 19-03-2025.

ఇట్లు
KSN వరప్రసాద్,
వాది తరపు న్యాయవాది,
విశాఖపట్నం మరియు దరిశి.
సెల్ : 7989574487

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
I.A.No.939/2022
O.S.No.237/2022

కొణిదెల చెన్నకేశవులు వగైరాలు .. పిటిషనర్స్
వర్సెస్
రావులకోళ్ళు లలిత కుమారి వగైరాలు..రెస్పాండెంట్స్

రెస్పాండెంట్ 5:-
ఆర్5) రావులకోళ్ళు కేశవ కళ్యాణ్,
తండ్రి సుబ్రమహేశ్వరరావు,
R/o డోర్ నెం.8/274-B2 శ్రీరామ్ పురం,
గుడివాడ గ్రామం, గుడివాడ మండలం, కృష్ణాజిల్లా.

పై నంబరున పిటిషనర్ మీపై పిటిషన్ పరిహార నిమిత్తం పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ: 19-03-2025 నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గానీ, లాయర్ గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై నీఆక్షేపణలు తెలియచేసుకొనగలరు. లేని యెడల నీపరోక్షమున దావా తీర్మానించబడునని తెలియచేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది: 19-03-2025.

ఇట్లు
KSN వరప్రసాద్,
వాది తరపు న్యాయవాది,
విశాఖపట్నం మరియు దరిశి.
సెల్ : 7989574487

గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రొద్దుటూరు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 35/2025 **తేది : 28-2-2025**

కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, ప్రొద్దుటూరు గ్రామపంచాయతీ పరిధిలో ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు పద్ధతిపై ది. 01-04-2025 నుండి ది. 31-3-2026 వరకు అనగా ఒక సంవత్సరము కాలము పనిచేయుటకు వ్యక్తుల సేవలు నిమిత్తం సీల్డు టెండర్లు ఆహ్వానించటమైనది. ఆసక్తి గల వ్యక్తుల నుండి ది. 06-03-2026వ తేదీ ఉదయం 11-30 గం.ల లోపు గ్రామపంచాయతీ కార్యదర్శి గారిచేగానీ వారి అనుమతి పొందిన వారిచే గానీ టెండర్లు స్వీకరించబడి అదేరోజున మధ్యాహ్నం 2-00 గం.లకు హాజరైన టెండరుదల సమక్షంలో తెరువబడును. టెండరు దాఖలు చేయువారు ముందుగా దరఖాస్తు చేసుకొని ఈ కార్యాలయ నందు టెండరు షెడ్యూలు పొంది, నిర్ణీత ధరావత్తు సొమ్ము చెల్లించి, రశీదును టెండరు షెడ్యూలుకు జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. టెండరు షరతులు మరియు ఇతర వివరములు గ్రామపంచాయతీ కార్యాలయ పనివేళల యందు పొందవచ్చును. ఏ విధమైన ముందస్తు నోటీసు లేకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు దిగువ సంతకందారు అధికారం కలిగివున్నారు.

షెడ్యూల్

ప్రొద్దుటూరు గ్రామపంచాయితీ పరిధిలో 2025-26 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులకు వ్యక్తుల సేవల నిమిత్తం

వ.నెం.	పని వివరము	వ్యక్తుల సంఖ్య	ధరావత్తు మొత్తం
1.	స్వీపర్లు	6 మంది వ్యక్తులు	రూ.500/-
2.	ఎలక్ట్రీషియన్	1 వ్యక్తి	రూ.500/-
3.	వాటర్ ట్యాంక్ ఆపరేటర్స్	2 గురు వ్యక్తులు	రూ.500/-
	మొత్తము	**9 మంది**	

గమనిక :- గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామపంచాయతీ నిధుల లభ్యత బట్టి జీత భత్యములు ఇవ్వబడును. టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు ఏ కారణము చేతనైనను రద్దు చేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు. వ్యక్తిగత టెండర్లు మాత్రమే స్వీకరించబడును. ఏజెన్సీ ద్వారా స్వీకరించబడవు.

సం/- శ్రీమతి ఈడే శివనాగలక్ష్మి
సర్పంచ్
గ్రామపంచాయతీ, ప్రొద్దుటూరు

సం/- ఓ.రామకృష్ణ
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ప్రొద్దుటూరు.

ఘనంగా టైలర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : టైలరింగ్ పితామహుడు విలియం హువేని ఆదర్శంగా తీసుకుని టైలరింగ్ వృత్తికి వన్నె తెచ్చేలా టైలర్లు పనిచేయాలని టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి వెంకట్రావు అన్నారు. టైలరింగ్ డే పురస్కరించుకుని స్థానిక ప్రధాన సెంటర్‌లో జెండా ఆవిష్కరించి విలియం హువేని స్మరించు కుంటూ ప్రదర్శన చేశారు. లతీఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొని టైలర్ల సమస్యలు తెలియచేశారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం లోని స్థానిక కోనేరు సెంటర్లో శుక్రవారం టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం టైలర్ల సంక్షేమానికి కషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సలార్ దాదా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ ముస్తఫా అచ్చెబా,డివిజన్ కార్పొరేటర్ మరకాని సమత కీర్తి, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు ఇలియాస్ భాష, జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, టైలర్స్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి మండల టైలర్స్ యూనియన్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. టైలర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఆకురాతి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ టైలర్స్‌కు పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం టైలర్స్ కుటుంబాలను ఆదుకునే విధంగా సహకరించాలని కోరారు. కార్యదర్శి ఎన్.శంకర్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ లక్ష్మణరావు, కోశాధికారి కలివరపు శంకర్రావుకు, సభ్యులు బాజీ, మురళి , మోహన్ రావు,శీను, ఆదినారాయణ, బొర్ర వెంకటేశ్వర్లు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద టైలర్స్ ను ఆదుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : నిరుపేద టైలర్ లను ప్రభుత్వం ఆదుకోవాలని అసోసియేషన్ నాయకులు బి వెంకటేశ్వం రావు డిమాండ్ చేశారు. గన్నవరంలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గన్నవరంలో కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి పూలమాలవేసి టైలర్లు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ట్రైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గసభ్యులు బి. వెంకటేశ్వరరావు, మల్లికార్జున, కె కష్ణయ్య, డి.శ్రీని వాసరావు, బి సుబ్బారావు, బి వెంకట్రావు, రాజా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** వృద్ధాప్య టైలర్‌లకు బతుకు భారమవుతుందని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోడూరు మండల టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు భూపతి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం టైలర్స్ డే సందర్భంగా మండల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోడూరు ప్రధాన సెంటర్ నుంచి వంతెన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** దర్జీల నేర్పరి తనంతో రూపొందించిన వస్త్రాలతోనే వ్యక్తి అంద చందాలు బయట పడతాయని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక టైలరింగ్ స్ట్రీట్‌లో టైలర్స్ వర్కర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్‌డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత టైలర్స్ జెండాను రాష్ట్ర గిడ్డంగుల


గుడివాడలో...

సంస్థ చైర్మన్ రావి ఆవిష్కరించి, మిషన్‌ను కనిపెట్టిన విలియమ్స్ హెూవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, ఎన్‌టిఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, టైలర్స్ వర్కర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లంకపల్లి లాజర్, కార్యదర్శి జన్ను శ్రీనివాసరావు, ట్రెజరర్ ఎం.మంగరాజు పాల్గొన్నారు. అలాగే ఎన్‌టిఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో విద్యాలయ స్కూల్‌లో శుక్రవారం సైన్స్ డే, టైలరింగ్ డేలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయ స్కూల్ విద్యార్థులచే సైన్స్ ఫెయిర్ నిర్వహించి, ఉత్తమ ప్రదర్శన చేసిన నితీష్, సాన్విక, శామ్యూల్ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు రాధికా, కిరణ్మయి, లోకేష్‌లను సత్కరించారు. తొలుత టైలరింగ్ స్రీట్‌లో టైలర్స్ డే వేడుకలు నిర్వహించి యూనియన్ నాయకులు లాజర్, కనకదుర్గ, మోహనరావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కోన రామారావు, సభ్యులు అర్జా ప్రసాద్, లింగం చిట్టిబాబు, పొన్నూరు సత్యన్నారాయణ, బొప్పన కుటుంబరావు పాల్గొన్నారు.


గన్నవరంలో...


గుడ్లవల్లేరులో...


మచిలీపట్నంరూరల్‌లో మాట్లాడుతున్న బండి రామకృష్ణ

వ్యక్తి దారుణ హత్య



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని చెరువు బజార్‌లో గురువారం రాత్రి దేవతామూర్తులను డీజెలతో ఊరేగింపు తీసుకెళుతుండగా, జరిగిన వివాదంలో దారుణ హత్య జరిగింది. సేకరించిన సమాచారం మేరకు పాత కక్షల నేపథ్యంలో బత్తుల శ్రీను (30) అనే వ్యక్తిని ప్రత్యర్థులు కోడి కత్తితో పీక కోసి హత్య చేశారు. దీంతో జగ్గయ్యపేట చెరువు బజార్‌లో ఉద్రిక్తత నెలకొంది. మతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామని జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు తెలిపారు. హత్యకురైన శ్రీను కుటుంబ సభ్యులను ఎంఎల్‌ఎ శ్రీరామ్ రాజగోపాల్, వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇచ్చార్జి తన్నీరు నాగేశ్వరరావు తదితరులు సందర్శించారు.

వ్యక్తిపై గొడ్డలితో దాడి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : షేర్ మహమ్మద్ పేట నుండి జగ్గయ్యపేట వెళ్లే డొంక రోడ్ గురువారం రాత్రి ఓ వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది. విలియంపేటకు చెందిన షేక్ నజీర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలితో విచక్షణా రహితంగా నరికారు. దాడిలో తీవ్రంగా గాయపడిన ఆయనను జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. మహాశివరాత్రి తిరునాళ్లలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో దాడి జరిగినట్లు తెలిసింది.

ఇద్దరు సారా తయారుదారుల అరెస్టు

ప్రజాశక్తి గూడూరు : ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ వై శ్రీనివాస చౌదరి ఆదేశాల మేరకు మచిలీపట్నం ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో మచిలీపట్నం ఎక్సైజ్ పరిధిలోని గూడూరు మండలంలో ఇద్దరు సారా తయారీ దారులని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఆర్‌వి పల్లి గ్రామంలో నాటుసారా తయారీకి ఉపయోగించు సుమారు 210 లీ. పులిసిన బెల్లపు ఊటతో మురాల ఈశ్వరరావు పోసిన వారి పాళెం గ్రామంలో సుమారు 300 లీ. బెల్లపు ఊట తో అమత నాగరాజు లను అదుపులోకి తీసుకొని, కేసులు నమోదు చేసి స్టేషన్ అప్పగించడం జరిగిందని, పులిసిన (సుమారు 500 లీ.) బెల్లపు ఊటను నేర స్థలంలో ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ ఎం రామ శేషయ్య , సిబ్బంది పాల్గొన్నారు.

నీళ్ల సమస్య పరిష్కరించాలని ఆందోళన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కురాడ గ్రామం లాకు దిగువ ప్రాంతంలో పంచాయతీ కుళాయి నీరు రాకపోవడంతో శుక్రవారం గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గత 20 రోజులుగా కూరాడ లాకు దిగువ ప్రాంతానికి పంచాయతీ అధికారులు కుళాయి నీళ్లు అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మోటర్ రిపేర్ కారణంగా వాటర్ అందించలేకపోతున్నట్టు అధికారులు చెప్తున్నారు. సమస్య పరిష్కరించకపోతే ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కోటప్రోలు నాగు గిరడ లక్ష్మి , మోటేపల్లి స్వామి , మేడిశెట్టి కుమారి , కేతరాజు రత్నకుమారి పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు అందజేత



ప్రజాశక్తి-ఉయ్యూరు : శ్రీశ్రీనివాసా కళాశాల డిగ్రీ విద్యార్థిని కంచర్ల నోహితకు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రూ.10 వేల నగదు ప్రోత్సాహక బహుమతి శుక్రవారం అందచేశారు. చదువులలో మేటిగా రాణిస్తున్న నోహితను ప్రోత్సహిస్తూ నగదు బహుమతి అందచేయడం సంతోషకరంగా ఉందని క్లబ్ అధ్యక్షుడు సీహెచ్ నాగసుబ్రమణ్యం అన్నారు. కష్టపడి చదివి పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కేసీపీ డీజీఎం వెంకటేశ్వర్లు, అమీర్ మీర్జా, ఎన్ అ మర్నాథ్ పాల్గొన్నారు.

బడ్జెట్ కబుర్లు

బడ్జెట్‌లో రైతులకు అన్యాయం

ప్రజాశక్తి-బంటుమిల్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి కేటాయించిన నిధులు నిరుత్సాహపరిచేవిగా ఉన్నాయని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు ఆరోపించారు.బడ్జెట్‌లో ఆయన శుక్రవారం మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 48 వేల 340 కోట్లు కేటాయిచంగా అందులో విత్తన సబ్సిడీకి కేవలం 240 కోట్లు రూపాయలు కేటాయించారని, అలాగే రైతులకు వడ్డీ లేని రుణాలు కింద 250 కోట్లు ఎంతవరకు సరిపోతాయని ప్రశ్నించారు. అలాగే ధరల తిరిగి స్థిరీకలన్నిధికి 300 కోట్లు కేటాయించారని, అన్నదాత సుఖీభవ కింద 14 వేల రూపాయలు చొప్పున కేటాయింపు చేశారని, ఈ కేటాయింపులతో రైతులు, కౌలు రైతులకు న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ఉచిత క్రాప్ ఇన్సూరెన్స్ పథకానికి కేటాయింపు పెంచాల్సిన అవసరముందని అన్నారు

అంకెలగారడీ బడ్జెట్ : కైలే



ప్రజాశక్తి-పమిడిముక్కల : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెజ్ అంతా అంకెల గారడీ మాత్రమేనని పామర్రు మాజీ శాసనసభ్యులు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలకు అగ్రతాంబూలం అని కూటమి సర్కార్ చెబుతున్నప్పటికీ, బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం అనేక సంక్షేమ పథకాల ప్రస్తావన లేకపోవడం మరోసారి ప్రజలను మోసం చేయడమేనన్నారు. మహిళల మహాశక్తి పథకం ద్వారా 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 ఇస్తామని, మహిళలకు ఉచిత బస్సు పథకం మేనిఫెస్టోలో ప్రకటించిదని, కానీ బడ్జెట్‌లో ఈ రెండు పథకాలకు కూటమి ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించకలేదన్నారు. వైసిపి తరపున రాష్ట్ర ప్రజల సంక్షేమానికి అభివద్ధికి ఎల్లవేళలా పోరాడతామని అన్నారు.

పిఆర్‌సి అమలుకు కేటాయింపు లేవీ..? : సాగర్

ప్రజాశక్తి-గన్నవరం : 2023 జూలై నుంచి అమలు చేయ వలసిన 12వ పిఆర్సీకి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం శోచనీయమని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పి ఆర్ సి, ఐ.ఆర్ అమలుకోసం నిధుల కేటాయింపులపై స్పష్టత ఇవ్వలేదని చెప్పారు. సీపీ యస్, జీపీయస్ కన్నా మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామిపై బడ్జెట్లో ఎటువంటి ప్రకటన లేదన్నారు. అలాగే "తల్లికి వందనం" పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింప చేసి ప్రభుత్వ విద్యరంగాన్ని బలోపేతం చేయాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమ బడ్జెట్ : యలమంచిలిలి



ప్రజాశక్తి-కంకిపాడు : కూటమి ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ అభివద్ధి, సంక్షేమం మేలు కలబోతగా ఉందని కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీలు అమలు దిశగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవః వంటి పథకాలతో పాటు70 శాతం కి పైగా ప్రజలకు జీవనాధారం అయిన వ్యవసాయ రంగానికి భారీ ఎత్తున రూ.48 వేల కోట్ల బడ్జెట్ కేటాయించడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దార్శనికతకు, దూరదష్టికి నిదర్శనం అన్నారు. అలాగే, పాఠశాల విద్య, బిసి సంక్షేమం,ప్రజారోగ్య, పంచాయతీ రాజ్, జల వనరుల శాఖలు కు కూడా భారీ ఎత్తున నిధుల కేటాయించడం ద్వారా రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి పెంచే దిశగా ప్రణాళికా వ్యయంపై దష్టి పెట్టారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది, తిరిగి గాడిలో పెట్టె దిశగా బడ్జెట్ ఉందని ప్రశంసించారు.

తెలుగు భాషాభివృద్ధికి నిధులు కేటాయింపు హర్షణీయం



ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర బడ్జెట్లో కూటమి ప్రభుత్వం తెలుగు భాషా పరిరక్షణకు నిధులు కేటాయించడం హర్షనీయమని ఆవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రశంసించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ తొలిసారి రాష్ట్ర బడ్జెట్లో తెలుగు భాషాభివద్ధికి రూ పదికోట్లు కేటాయించడం ద్వారా కూటమి ప్రభుత్వం భాషా పరిరక్షణకు నడుం కడుతున్న సంకేతం ఇచ్చినట్లు అయిందని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు అమలకు కూడా నిధులు కేటాయించడం హర్షదాయకమన్నారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్లో పంచాయతీరాజ్ ఇరిగేషన్, విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివద్ధికి పెద్ద పీట వేసింది అన్నారు.

మహిళల కోసం ప్రత్యేకంగా బ్రాండ్ వేర్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలో అత్యాధునిక సదుపాయాలతో జహపన మహిళా బ్రాండ్ వేర్ షోరూం శుక్రవారం ప్రారంభమైంది. షోరూంను ప్రముఖ నటులు వర్షిణీ సౌందరాజన్, రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ నగరంలో నూతన బ్రాండ్ షోరూం ప్రత్యేకంగా మహిళానులకోసం ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. భారతీయ సాంప్రదాయ దుస్తుల్లో కళాత్మకత, హస్తకళా, పేరైన జహపణ దుస్తులను విక్రయించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ మోడల్స్ చే ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.

దుర్గమ్మను దర్శించుకున్న పియూష్ కుమార్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ శుక్రవారం ఇంద్రకీలాద్రికి విచ్చేసి, అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రతిని అమ్మవారి సన్నిధిలో ఉంచి, ఆశీస్సులు పొందారు. అనంతరం అనివేటి మండపంలో వేద ఆశీర్వచనం ఆలయ పండితులు అందించారు. ఆలయ ఉప కార్యనిర్వహణాధికారి ఎం.రత్నరాజు ఆర్థిక శాఖ అధికారులకు ప్రసాదం, చిత్రపటం అందించారు.



ఎడ్ల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : దాములూరు (కూడలి) గ్రామంలోని సంగమేశ్వర స్వామి తిరునాళ్లలో శుక్రవారం ఎడ్ల పందాలు పోటీలు ప్రారంభమయ్యాయి. ఎడ్ల పందాలు పోటీలను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తిలకించారు. కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయంలో సంగమేశ్వర స్వామిని ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ దర్శించుకున్నారు. కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఎడ్ల పూటీ లాగుడు పోటీలు ఏర్పాటు చేశారు. ఎడ్ల పూటీ లాగుడు పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) విచ్చేశారు. ఎడ్ల పూటీ లాగుడు పోటీలను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, టిడిపి జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ ప్రారంభించారు. ఎడ్ల పూటీ లాగుడు పోటీలను ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు ఆసక్తిగా తిలకించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహ మూర్తి, తొర్రగుడిపాడు సర్పంచి చెరుకూరి హైమారావు,దాములూరు సర్పంచి గాదెల రామారావు పాల్గొన్నారు.

సామ్‌సంగ్ ఎ సిరీస్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మూడు కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేయడానికి సామ్‌సంగ్ సన్నాహాలు చేస్తోందని శామ్‌సంగ్ స్టోర్ మేనేజర్ పి.వేణు గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.. గెలాక్సీ ఎ సామ్‌సంగ్ అత్యంత విజయవంతమైన స్మార్ట్‌ఫోన్ సిరీస్ అన్నారు. మార్చి మొదటివారంలో వీటిని అవిష్కరించనున్నట్లు తెలిపారు. సామ్‌సంగ్ ప్రతి సంవత్సరం లక్షలాదిగా ఈ ఫోన్లను విక్రయిస్తుందని, కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు గత సంవత్సరం విడుదల చేసిన గెలాక్సీ ఎ 35, గెలాక్సీ ఎ 55 స్మార్ట్‌ఫోన్లకు వారసులుగా ఉంటాయన్నారు. యువ వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు కొత్త డిజైన్, మెరుగైన మన్నిక, అధునాతన భద్రతను కలిగి ఉంటాయని అన్నారు. ఇవి సౌకర్యవంతమైన, సురక్షితమైన వినియోగదారు అనుభవాన్ని నిర్ధారిస్తాయని తెలిపారు.

మత్తు పదార్థాలతో అనర్థాలపై అవగాహన






ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో కొండపల్లి, రాజీవ్ నగర్ అంగన్వాడీ సెంటర్‌లో మహిళ, శిశు సంక్షేమ శాఖ మైలవరం ప్రాజెక్టు, ఈలప్రోలు సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలకు మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్కుషాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీ తోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ కె.ప్రియాంక మాట్లాడుతూ ఈ రోజుల్లో మత్తు పదార్థాల వినియోగం చిన్న వయస్సు నుండి ఎక్కువగా పెరిగిపోతుందన్నారు. అలాంటి వారికి అవగాహన కల్పించడం ద్వారా మాదక ద్రవ్యాలను కట్టడి చేయవచ్చని తెలిపారు. ఎవరైనా మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిని ముందుగా గుర్తించి, సరైన అవగాహన, కౌన్సిలింగ్, డి అడిక్షన్ సెంటర్లకు పంపించాలని ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా తీసుకుంటే మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించవచ్చని అన్నారు. సోషల్ మీడియాకు బానిసలుగా మారిన యువత ఎక్కువ శాతం ఉన్నారన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను, యువతను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని ఈ చికిత్స అందించేందుకు నవజీవన్ బాల భవన్ సంస్థ వారు ఇలాంటి సమస్యలతో ఉన్న విద్యార్థులకు, యువతకు పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాసకేంద్రం, నూజివీడు మండలం పొలసానపల్లిలో ఏర్పాటు చేసిన బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని ఉచితంగా సంప్రదించవచ్చని అన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490492020 అని తెలిపారు. అనంతరం మహిళ, శిశు సంక్షేమ శాఖ మైలవరం ప్రాజెక్టు, ఈలప్రోలు సెక్టార్ సూపర్ వైజర్ జి రమాదేవి మాటాడారు. కొండపల్లి, రాజీవ్ నగర్, ఈలప్రోలు సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. విజయవాడ, వేంకటేశ్వర పురం ఏరియా లో వున్న బిషప్ హాజరయ్యా బాలికల పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా ఏర్పాటు చేశారు. నవజీవన్ బాల భవన్ జోనల్ కో ఆర్డినేటర్ జాకబ్ రాజు, జోనల్ కోఆర్డినేటర్ ఎస్.కె.నజ్మ, అనం తరం బిషప్ హాజరయ్యా బాలికల పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఇందుపల్లి అన్నమ్మ జయశ్రీ మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎస్‌కె.మరియం, బి.దీప్తి, మహిళా కార్యదర్శి కె.సుసన్న, సిహెచ్.రమ్య జ్యోతి పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చిత్రరూప ప్రదర్శన



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని చేగు విద్యాలయంలో పదో తరగతి విద్యార్థిని ఎం.గాయత్రి ఒకటిన్నర సంవత్సరాలు శ్రమించి 56 ప్రధాన ఘట్టాలతో రామాయణ కథకు చిత్రరూపం దాల్చారు. శుక్రవారం చేగు విద్యాలయం యాజమాన్యం, ప్రిన్సిపాల్ నరసింహారావు ప్రోత్సాహంతో ఉపాధ్యాయులు రామానుజాచార్యులు ప్రత్యక్ష పర్యవేక్షణలో దృశ్య రూపాన్నిచ్చింది. రామాయణంలోని ప్రతి ఘట్టానికి సుందర దృశ్యరూపాన్ని ఇచ్చి కన్నుల పండువగా చిత్రీకరించిన గాయత్రీ చేగు విద్యాలయంలో 56 ఘట్టాలను ఒకే చోట ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. గాయత్రిని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, విద్యాలయం మేనేజ్‌మెంట్ కొత్తమాసు రామారావు, తాడేపల్లి సోమేశ్వరరావు తదితరులు అభినందించారు.

జీవాలకు మందులిప్పించాలని వినతి



ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం స్థానిక ప్రభుత్వ పశువుల వైద్యశాల ఎదురుగా జీవాలకు కనీసం నట్టల మందులు వ్యాక్సిన్ వివిధ వ్యాధులకు సంబంధించిన మందులు ఇవ్వండి మహాప్రభు అంటూ జీవాల పెంపకందారులతో సిపిఎం శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ మూడు నెలలుగా చుట్టుపక్కల గ్రామాలకు వ్యాక్సిన్ అందించారు. కానీ మాకు మాత్రం ఏమీ అడిగినా లేవని వెనక్కి పంపిస్తున్నారని అధికారులపై అభ్యంతరం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కనీసం జీవాలకు మందులు పంపిణీ చేసే విషయంలో ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని జీవాలను ఎండనక వాననక చలనకా పోషించుకుంటున్నారన్నారు. మూగజీవాలకు కనీసం మందులు లేవని చెప్పడం బాధాకర విషయం అన్నారు. బయట కొనుగోలు చేసి మందులు వాడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం పులిబళ్ళ ఏడుకొండలు సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు కోట బాబు. ముద్ద తిరుపతిరావు కొండ వరద సూరయ్య, నాగేశ్వరరావు, రామారావు జీవాల పెంపకం దారులు పాల్గొన్నారు.

నేటి నుండి ప్రాంతీయ గ్రాండ్ లాడ్జ్ వార్షిక సమావేశం



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దక్షిణ భారతదేశపు ప్రాంతీయ గ్రాండ్ లాడ్జ్ వార్షిక సదస్సు ఈ నెల 1, 2 తేదీల్లో విజయవాడలో నిర్వహించబడుతుందని, సంస్థ రీజినల్ గ్రాండ్ మాస్టర్ బ్రదర్ టి.ఎన్.మనోహరన్ తెలిపారు. నగరంలోని హోటల్ జి.ఆర్.టిలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో రెండు రోజులపాటు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ప్రాంతం వారి వార్షిక సమావేశాన్ని వారి ప్రాంతంలో నిర్వహిస్తుందని, ఈ సంవత్సరం విజయవాడ ప్రాంతీయ గ్రాండ్ లాడ్జ్ ఆఫ్ సదరన్ ఇండియా సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిందని చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో మేసోనిక్ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు నాలుగు ప్రాంతాల్లో గ్రాండ్ లాడ్జ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తాము అనేక సంస్థలు మరియు వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చే అనేక ప్రాజెక్టులను ప్రాంతం అంతటా నిర్వహించామని తెలిపారు. సభ్యుల మేధో, సామాజిక, ఆధ్యాత్మిక మరియు నైతిక అభివద్ధికి మార్గం సుగమం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి గ్రామంలో గల సినాగ్రో ఫుడ్ ఫ్యాక్టరీపై విజయవాడ విజిలెన్స్ ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ ఉమర్ ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు చేశారు. నవిముకి పేరుతో ప్యాకింగ్ చేసి సప్లై చేస్తున్నారు. సరుకు గడువు అయిపోయిన 51 రకాల వంట సరుకులు విక్రయిస్తున్నారు. 2016- 2017 వరకే లైసెన్స్ వ్యాలిడిటీ ఉండగా 2017 నుంచి లైసెన్స్ లేకుండానే వ్యాపారం చేస్తున్నారు. 47 రకాల సరుకులకు లైసెన్స్ లేకుండానే విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఈ దాడుల్లో డిప్యూటీ కమర్షియల్ టాక్స్ (డిసిటిఒ) అధికారి ప్రవీణ్ కుమార్, లీగల్ మెట్రాలజీ తూనికలు, కొలతలు అధికారి సులేమాన్, ఫుడ్ సేఫ్టీ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితునికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: 1974-75 విద్యార్థిని విద్యార్థుల తమ చిన్ననాటి స్నేహితునికి ఆర్థికంగా అండగా నిలిచారు. అలనాటి విద్యార్థి శ్రీకాకులపు శివాజీ (లేటు) భార్య లక్ష్మి పార్వతి విజయవాడలో ఉన్న వారింటికి వెళ్లి నిత్యావసర సరుకులు, బియ్యంతో పాటు, ఉప్పు, పప్పు, నూనె మొదలగునవి అందజేశారు. మందుల నిమిత్తం రూ.2,116లు మిక్సీ, మొరిశెట్టి రంగారావు, రామనాథం చెరొక రూ.1000లు జొరిగే వేణుగోపాలరావు రూ.5 వేలు అందజేశారు.

ఓటింగ్ శాతం తగ్గడం విచారకరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రజాస్వామ్య ప్రక్రియలో మేధావుల భాగస్వామ్యం తగ్గడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కన్వీనర్, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాలో ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ల ఓటు శాతం తక్కువగా ఉండటం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

బడ్జెట్లో కేటాయింపులు పెంచాలి : ఆకుల

ప్రజాశక్తి - భవానీపురం : రాష్ట్ర బడ్జెట్లో పరిశ్రమల అభివృద్ధికి కేటాయింపులు పెంపుదల చేసి యువతకు ఉపాధి కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ విశ్లేషించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన చేస్తూ బడ్జెట్లో పరిశ్రమల అభివృద్ధికి, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు అవసరమైన చేయూతను అందించేలా చేసి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు తగిన ప్రోత్సాహకాలు లేకపోవడం సరికాదన్నారు.

సిసి కెమెరాల కోసం సాయం

ప్రజాశక్తి - వన్ టౌన్ : నగరంలో పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయు సీసీ కెమెరాలకు రెండు లక్షలు రూపాయల చెక్కు అందజేసిన ఎస్.కె. పి.వి.వి హిందూ హై స్కూల్ కమిటీ. పోలీస్ వ్యవస్థలో నిఘా విభాగానికి జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్ వి. రాజశేఖర్ బాబు, ఐపిఎస్ ప్రజల సహకారంతో చేపట్టిన సిసి కెమెరాలు ఏర్పాటుకు శుక్రవారం ఎస్.కె.పి.వి. హిందూ హైస్కూల్ కమిటీ తమ వంతు సహాయముగా వెస్ట్ ఏసిపి ఎన్ ఎస్ వి కే దుర్గారావుకి తమ కార్యాలయంలో రెండు లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ కొండలరావు, ఎస్ కే పి వి హిందూ హైస్కూల్ సెక్రటరీ శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు,ఏవో నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు శీలం ప్రకాశరావు

• సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు



మాట్లాడుతున్న వై.నరసింహారావు

ప్రజాశక్తి-చల్లపల్లి : సుదీర్ఘ కాలంగా కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి దళిత, గిరిజన వ్యవసాయ కార్మికుల సమస్యల కోసం పోరాటం చేసిన శీలం ప్రకాశరావు ఉద్యమ పోరాట యోధుడని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు అన్నారు. శుక్రవారం శీలంప్రకాశరావు సంతాప సభ శుక్రవారం మొవ్వలో మండల పార్టీ కార్యదర్శి శీలం నారాయణరావు అధ్యక్షతన జరిగిన సభలో నరసింహారావు మాట్లాడారు. కమ్యూనిస్టులు తన కుటుంబం కోసం తన కోసమే కాకుండా పది మంది కోసం పనిచేయటం వల్ల వారిని ఎల్లకాలం ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. ప్రకాశరావు ఉపాధి కూలీ మేటుగా జీవితం ప్రారంభించి ఉపాధి కార్మికుల సమస్యల మీద పనిచేసేటు వంటి వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా, వ్యవసాయ కార్మికుల్లో వివక్షకు గురవుతున్న దళితుల కోసం కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం నేతగా, వ్యవసాయ కార్మికుల కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడి ఎర్ర జెండా అభివద్ధికి కషి చేశారన్నారు. ప్రకాష్ నమ్మిన సిద్ధాంతం కోసం న్యాయం కోసం కష్టమైనా నష్టమైనా మొండిగా మొక్క వోని ధైర్యంతో పోరాటం చేసే వ్యక్తిని అన్నారు.

శీలం ప్రకాషరావుకు పలువురు నివాళి : శీలం ప్రకాశరావు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం 5 గంటలకు మతి చెందగా ఆయన భౌతిక కాయాన్ని మొవ్వ గ్రామంలో స్వగహానికి తరలించారు. శుక్రవారం ఆయన భౌతికాయంపై సిపిఎం మొవ్వమండల కార్యదర్శి నారాయణరావు, కమిటీ సభ్యురాలు చేబ్రోలు బసవపూర్ణ అరుణ పతాకం కప్పి అరుణాంజలి ఘటించారు. అయన భౌతికకాయాన్ని సిపిఎం కష్ణాజిల్లా కార్యదర్శి వై నరసింహారావు, జిల్లాలో వివిధ మండలాల కార్యదర్శులు ప్రజాసంఘాల కార్యకర్తలు సందర్శించి నివాళు లర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, కష్ణాజిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు, కోసూరు శివ నాగేంద్రం, కామ్రేడ్ తెల్లాకుల లక్ష్మణస్వామి, కామ్రేడ్స్ శీలం నారాయణరావు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్సీపీ రెడ్డి, యద్దనపూడి మధు, టి నరేష్ ,త్రిమూర్తులు, పంచకర్ల రంగారావు, సిహెచ్ రాజేష్, ఏపీ గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రారావు ,ఉయ్యూరు మండలం సిపిఎం పార్టీ కార్యదర్శి రాజేష్ తదితరులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

రూ.45 లక్షలతో మచిలీపట్నం ఆసుపత్రిలో మౌలిక వసతులు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులు రూ.45 లక్షలతో మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశమై మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితులను వివరిస్తూ ఆసుపత్రికి రోగుల తాకిడి పెరుగుతున్న దష్ట్యా అదనంగా మంచాలు, ఎక్సరే వైద్య పరికరాలు, ఆపరేషన్ థియేటర్లో బెడ్లు, టేబుళ్ళు, ఐసియు బెడ్లు వంటివి అవసరం ఉందని కలెక్టర్కు తెలిపారు. రూ.20 లక్షలతో ఎక్సరే సీఆర్ సిస్టమ్, అదేవిధంగా మిగిలిన పరికరాల కొనుగోలుకు మరో రూ.25 లక్షల సిఎస్ఆర్ నిధులు మంజూరు చేస్తామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి ఆశాలత, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం జయకుమార్, సిపిఓ గణేష్ కృష్ణ పాల్గొన్నారు.

కన్నులపండువగా రథోత్సవం

ప్రజాశక్తి మోపిదేవి : ప్రముఖ ప్రాచీన పుణ్యక్షేత్రం మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లిలో మహాశివరాత్రి వేడుకలు ముగింపు సందర్భంగా శ్రీ దుర్గా నాగేశ్వరస్వామి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. కళ్యాణ మూర్తులైన శ్రీ వనదుర్గా పార్వతి సమేత శ్రీ నాగేశ్వరస్వామి రథంపై కొలువుదీరగా అనువంశిక ధర్మకర్తలైన చల్లపల్లి రాజా వంశీకులు రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ రథోత్సవంలో ప్రధాన అర్చకులు బుద్ధువరప్రసాద్, శంకరమంచి విజయ్, తదితరులు పాల్గొన్నారు. చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వహాణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాద రావు పర్యవేక్షణలో డీఎస్పీ తాళ్లూరి దివ్య శ్రీ ఆధ్వర్యంలో చల్లపల్లి సీఐ ఈశ్వర్రావు, ఎస్ ఐ సత్యనారాయణ బంధోబస్తు నిర్వహించారు. వేలాది మంది భక్తులు రథోత్సవం తిలకించి తరించారు. పెదకళ్ళేపల్లి పుర వీధుల్లో విద్యుత్ దీప కాంతుల మధ్య రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

అలాగే నాగాయలంక సంగమేశ్వర స్వామి వసంతోత్సవం శోభాయమానంగా జరిగింది.



నాగాయలంక మండలం సంగమేశ్వరంలోని ప్రాచీన పుణ్యక్షేత్రం శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. శుక్రవారం ఉదయం స్వామివారి వసంతోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. అలాగే గురువారం రాత్రి స్వామివారి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. నాలుగు రోజుల పాటు దేవాదాయ శాఖ ఈఓ సీహెచ్ సుధాకరరావు, ఆలయ అర్చకులు కొల్లిపర శివసాయి తిరుమల భార్గవ్ పర్యవేక్షణలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఘనంగా నాంచారమ్మ గ్రామోత్సవం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలు శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా శుక్రవారం నుంచి గ్రామోత్సవం కార్యక్రమం ప్రారంభించారు. ఆలయ పాలక వర్గం కమిటీ సభ్యులు అమ్మవారి జాతరను ఘనంగా జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారు శివరాంపురం గ్రామం ,కష్తాను పాలెం గ్రామం, కాసానగరం , చల్లపల్లి, పెదప్రోలు, గ్రామాల్లో ఊరేగింపు జరుగుతుంది. అమ్మవారు ఇంటింటికి వెళ్లి పూజలు అందుకుంటుంది. మార్చి 14వ తేదీన అమ్మవారి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని గ్రామ పెద్దలు ప్రముఖ వ్యాపారవేత్త కూరపాటి కోటేశ్వరావు తెలియజేశారు.

విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

ప్రజాశక్తి-బంటుమిల్లి : స్థానిక బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి.కాం,బి.ఎస్సీ విద్యార్థినీ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా లైఫ్ ఇన్సూరెన్స్ (జీవిత భీమా)కు సంబంధించిన మచిలీ పట్నంలోని లైఫ్ ఇన్సూరెన్స్ (జీవిత భీమా) బ్రాంచ్ 2 ను సందర్శించారు. దీనిలో భాగంగా ఇన్సూరెన్స్, దాని ప్రాధాన్యత, దానికి సంబంధించిన అంశాలు, దానిలోని విభాగాలు, అవి పని చేస్తున్న తీరుతెన్నులు, జీవిత భీమాకు సంబంధించిన వివిధ అంశాలు మొదలైన అనేక మైన విషయాలపై విద్యార్థులు అవగాహన పొందారు. బ్రాంచ్ మేనేజర్ డి.కష్ణకుమారి ఈ అంశాలపై కీలకమైన ఉపన్యాసాన్ని అందించారు. ఈ క్షేత్ర పర్యటనలో వైస్ ప్రిన్సిపాల్ బండి దేవ జయరాజు, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఆర్. హిమాలినీ దేవి,కంప్యూటర్ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సత్య రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎల్ఐసి బీమా సంస్థను సందర్శించిన విద్యార్థుల బృందం

చెత్త నుండి సంపద తయారీపై అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధి . లోని పులిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలో చెత్త నుండి సంపద తయారీ పై డ్వాక్రా మహిళలకు, సచివాలయం సిబ్బందికి శుక్రవారం సంపద తయారీ కేంద్రం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏవీ ఎం నాంచారయ్య పాల్గొని తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం తెలుపుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఉల్లిగడ్డ గ్రామపంచాయతీ చెత్త రహిత గ్రామంగా స్వచ్ఛమైన గ్రామపంచాయతీగా మార్పు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం మర్యాద దేవి, ఈవోపీఆర్డి అరుణ, సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పులిగడ్డ పిచ్చే శ్వరరావు, పంచాయతీ కార్యదర్శి బి అనిత పాల్గొన్నారు.



సంపద సృష్టి కేంద్రం వద్ద డ్వాక్రా మహిళలు, సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న దశ్యం

కెయు ఇన్చార్జి రిజిస్ట్రార్గా ఆచార్య ఉష నియామకం



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్గా ఆచార్య ఎన్ ఉష నియమితులయ్యారు. ఇప్పటి వరకు రిజిస్ట్రార్ గా పనిచేసిన ఆచార్య కె శోభన్ బాబు డిప్యూటేషన్పై రాగా పదవి కాలం పూర్తికావడంతో ఈ నియామకం జరిగింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయడం తో శుక్రవారం ఆమె భాధ్యతలు స్వీకరించారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వర్ రావు, పలువురు ఆచార్యులు, సహాయ ఆచార్యులు అభినందించారు.

కెరీర్ గైడెన్స్పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-చల్లపల్లి. (మొవ్వ) : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మొవ్వ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మొవ్వ మండల పరిధిలోని కూచిపూడి ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ , పెడసనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి. బి శ్రీనివాస రావు, బట్ల పెనుమర్రు ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ఎం సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 1200 మంది విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. సంస్థ డైరెక్టర్ ముఖ్య అతిథి న్యాయవాది రియాజ్ భాష మాట్లాడుతూ విలువలతో కూడిన ఆదర్శప్రాయమైన విద్య సమాజంలో ఎంతో అవసరమని అన్నారు. అలాగే నైతిక విలువ లేని కారణంగా విద్యార్థులు చెడు అలవాట్లకు అలవాటు పడుతున్నారని వివరించారు. అనంతరం 2024 స్కూల్ ఫస్ట్,సెకండ్ వచ్చిన విద్యార్థులకు మెమెంటో ప్రతిభా పురస్కారం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పిట్టు శ్రీనివాసరావు, అధ్యక్షులు తాళ్లూరు మోహన్ కుమార్,మానవతార్ డైరెక్టర్ వేదంత రాధేశ్యాం, మానవత డైరెక్టర్ పాగోలు రమేష్ బాబు, కార్యవర్గ సభ్యుడు మీర్జా హాసన్ హలీ పాల్గొన్నారు.

ఓపెన్ ఫోరంను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ: ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని శుక్రవారం నగరంలోని ఆయా సర్కిల్ కార్యాలయాల్లో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ద్వారా ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం, బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బిపిఎస్)లో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారి సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. అంతేకాకుండా లయోలా కాలేజ్ రోడ్డు, బి ఆర్ పి రోడ్లోని ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా సిటీ ప్లానర్ ప్రసాద్ మాట్లాడుతూ విఎంసి ప్రతి శుక్రవారం సర్కిల్స్ కార్యాలయాల్లో నిర్వహించే ఓపెన్ ఫారంలలో ఎల్ఆర్ఎస్, బిపిఎస్లో దరఖాస్తు చేసిన వారి సందేహాలను, ఇతర సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఫీల్డ్ లెవెల్లో నగరంలో ఉన్న ఆక్రమణలను తొలగించడం జరుగుతు ందన్నారు. పోల్స్ పైన, డివైడర్ల పైన, అనధికారంగా పెట్టిన బ్యానర్లు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామని అన్నారు. నగర వ్యాప్తంగా రోడ్ల వెంబడి పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలను ఒప్పందం ప్రకారం తొలగిస్తున్నామని ప్రతిరోజు దాదాపు 15 టన్నుల వరకు నిర్మాణ వ్యర్థాలను తొలగిస్తూ ఎక్సెల్ ప్లాంట్ కు తరలిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



పలుచోట్ల ఘనంగా టైలర్ల దినోత్సవం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణ టైలర్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో టైలర్ల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దర్జీలు ముందుగా చీరాల సెంటర్ నుండి మెయిన్ రోడ్డు మీదగా సాయి రాఘవ కాలనీలోని షాది ఖానా వరకు ర్యాలీ నిర్వహించారు. టైలర్ల పితా మహుడు విలియం హౌవే చిత్ర పటాన్ని చేతప ట్టి హౌవేకు జోహార్లు, టైలర్లకి సొసైటీల ద్వారా లోన్లు మంజూరు చేయాలని, వెల్ ఫేర్ స్కీం ద్వారా దర్జీలను ఆదుకోవాలని తదితర నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బోసుబొమ్మ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం షాదీ ఖానాలో జరిగిన సభలో ఇటీవల టైలర్ల అసోసియేషన్‌కు రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన సత్యనారాయణను యూనియన్ నాయకులు ఘనంగా సన్మా నించారు.

టైలర్ల కుటుంబాలను ఆదుకోవాలి

గంపలగూడెం : రెండు దశాబ్దాలుగా రెడీమేడ్ దుస్తులు ఎక్కువైనందున టైలర్ల వృత్తి వీధి పడిందని గంపలగూడెం మండల టైలర్ల అసోసియేషన్ నాయకులు తెలిపారు. శుక్రవారం టైలర్ల వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని గాంధీ సెంటర్ నుండి తోటమూల వరకు ర్యాలీ నిర్వహించారు. టైలర్ల పితామహుడు విలియం హౌవేతో కూడిన బ్యానర్ భుని చేపట్టిన ఈ ర్యాలీలో పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన, టైలర్ల రాత మార్చిన వారు లేరని వివరించారు. పనులు లేక, అద్దెలు కట్టలేని పరిస్థితిలు నెలకొన్న ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు టైలర్ వ్యవస్థ పరిస్థితులను పరిశీలించాలని తెలిపారు. త్వరితగతిన సర్వే నిర్వహించి, టైలర్ కుటుంబాలకు చేయూతనివ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేపోజు సీతారామాచారి, సవల రవికుమార్, షేక్ కరిముల్లా, వివిధ గ్రామాల టైలర్లు పాల్గొన్నారు. అనంతరం తోటమూల పరిధిలో ఉన్న ఓ మామిడి తోటలో సమావేశం ఏర్పాటు చేసి వృత్తిపరమైన సాధక, బాధకాలు చర్చించుకున్నారు.


గంపలగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న దర్జీలు


తిరువూరులో ర్యాలీ

నిబంధనలు పాటించకపోతే జరిమానా

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి ఒకటో తేదీ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానాలు విధించనున్నట్లు గంపలగూడెం ఎస్సై ఎస్.శ్రీనివాస్ తెలిపారు. లైసెన్సు లేదంటే 5000, హెల్మెట్ ధరించకపోతే వెయ్యి రూపాయలు ట్రిపుల్ డ్రైవ్ వెయ్యి రూపాయలు ప్రమాదకరమైన డ్రైవ్‌కు 1500, ప్రమాదకరమైన రెండో సార్ డ్రైవింగ్‌కు రూ.10వేలు జరిమానా విధించనున్నట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ ను పాటించి, పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

బలుసుపాడులో పొలంబడి కార్యక్రమం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని బలుసుపాడు గ్రామంలో శుక్రవారం రబీ 2024-25 వరిపంటలో ఉత్తమ యాజమాన్య పద్ధతుల్లో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ రైతులకు రైతులకు ప్రస్తుతం వరి పంటలో వచ్చే కాండం తులిసి పురుగు, ఆకు చుట్టు పురుగు, అగ్గి తెగులు నివారణ చర్యల గురించి వివరించారు. కాండం తొలుసు పురుగు, ఆకు చుట్టు పురుగు నివారణకు వేప నూనె, క్లోరి ఫైరిపాస్ 2.5 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని వివరించారు. సూడోమినాస్ ద్రావణాన్ని 10 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి పిచికారి చేసుకోవాలని సూచించారు జగ్గయ్యపేట వ్యవసాయ ఏడిఏ భవాని మాట్లాడుతూ రైతులకు ప్రస్తుతం వరి పంటలో ఎరువులు యాజమాన్యం గురించి వివరించారు. ఫైర్ పొట్ట దశలో 24 కేజీల నత్రజని, 18 కేజీల పొటాషియాన్ని కలిపి వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి ఆర్ఎస్‌కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి - వత్సవాయి : మిర్చికి కనీసం రూ.20వేలు గిట్టుబాటు ధర కల్పించాలని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం పెనుగంచిప్రోలు మండలం శివాపురంలో మిర్చి రైతులతో కలిసి మిర్చికి వేరు తెగులు కుళ్ళ సోకిన పంట పొలాలను, మిర్చి కల్లాల్లోనూ ఆయన పర్యటించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వ రైతులను మోసం చేసింది. మిర్చి క్వింటాకు రూ.20వేలు అందితేనే రైతుకు గిట్టుబాటు ధర అవుతుందన్నారు. ఈ-క్రాప్ ఆధారంగా పంట విస్తీర్ణాన్ని పరిశీలించి క్వింటాకు రూ.20 వేల చొప్పున మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు.

అమెరికన్ అంకాలజీలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : లించ్ సింద్రోమ్‌తో బాధపడుతున్న రోగిలో మూడు మెటాక్రోనస్ కేన్సర్లకు సంబంధించిన అరుదైన, సంక్లిష్టమైన కేసుకు అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ విజయవంతంగా చికిత్స చేసిందని ప్రముఖ వైద్యులు డాక్టర్ కళ్యాణ్ పోలవరపు తెలిపారు. నగరంలోని హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. రోగి మొదట రొమ్ము కేన్సర్ బారినపడగా, చికిత్సలో భాగంగా ఆమె శస్త్రచికిత్స చేయించు కున్నారన్నారు. తరువాత సహాయక చికిత్సల్లో భాగంగా కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ చేయించుకున్నారని, 2019లో, సాధారణ పరీక్షల్లో భాగంగా ఆమెకు నాలుక కేన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. కణితిని తొలగించడానికి ఆమెకు శస్త్రచికిత్స జరిగిందని, తరువాత తదుపరి చికిత్స కోసం కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ చేయబడ్డాయని చెప్పారు. ఆమెకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించగా, 2024లో ఎడమ పెద్దప్రేగులో కణితి ఉన్నట్లు నిర్ధారణయిందని, తదుపరి పరీక్షలలో ఎడమ పెద్దప్రేగు దిగువ భాగంలో కూడా పెద్దప్రేగు కేన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందన్నారు. ఆమెకు విజయవంతంగా శస్త్ర చికిత్సతో చికిత్స చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత కేన్సర్ తిరిగి రాకుండా నిరోధించడానికి కీమోథెరపీని అందించారన్నారు. సమగ్రమైన, బహుళ విభాగ చికిత్సా విధానానికి డాక్టర్ ఎన్.సుబ్బారావు, డాక్టర్ కళ్యాణ్ పోలవరపు, డాక్టర్ మణికుమార్ ఎస్, డాక్టర్ ఇషాంత్ ఐ నాయకత్వం వహించారన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండల కీసర గ్రామంలో శుక్రవారం ఉదయం కీసర గ్రామానికి చెందిన తలమాల సుధీర్ కుమార్ (35) అనే వ్యక్తి ప్రమాదవ శాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. సమాచారం అందుకున్న కంచికచర్ల పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది, కంచికచర్ల పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.రాజు తెలిపారు.



వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపాలిటీలో అల్లాడ వెంకటేశ్వరరావు సేవలు వెలకట్టలేనివి అని నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి పేర్కొన్నారు. శుక్రవారం నందిగామ మున్సిపల్ మేనేజర్ స్థానిక బాబు జగజ్జీవన్ రావు కమ్యూనిటీ హాల్‌లో అల్లాడ కోటేశ్వరరావు ఉద్యోగ విరమణ సభ జరిగింది. మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమన్నారు. వెంకటేశ్వరరావు గుడివాడ ఆంధ్ర నలంద మున్సిపల్ హైస్కూల్లో రికార్డు అసిస్టెంట్‌గా మొదలుపెట్టిన ప్రస్థానం ఎటువంటి విభేదాలు లేకుండా పని చేశారు. పనిచేస్తున్న సంస్థలో నీతి నిజాయితీగా హుందాతనంగా వ్యవహరిస్తూ 44 సంవత్సరాలుగా కొనసాగిస్తూ నేడు మన నందిగామ నగరపాలక సంస్థలో మేనేజర్‌గా పదవి విరమణ పొందుతున్న అల్లాడ కోటేశ్వరరావు సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని కోరుతూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కమిషనర్ జె.ఫణి శ్రీనివాస్, పెడన మున్సిపాలిటీ విశ్రాంత మేనేజర్ యోగేశ్వర రావు, పెడన మున్సిపాలిటీ మేనేజర్ మట్టా రాజా, నందిగామ నగరపాలక సంస్థ జూనియర్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వరరావు, నందిగామ నగరపాలక సంస్థ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వెంకటేశ్వరరావు దంపతులకు సన్మానం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి

వికలాంగుల ఇబ్బందులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రెండు రోజులుగా జరగవలసిన వికలాంగుల సదరం వెరిఫికేషన్ నిర్వహించడం లేదు. ఈ నెల 27న ఎంఎల్‌సి ఎన్నికల వల్ల జరగలేదు. 28న కూడా వెరిఫికేషన్ నిర్వహించ లేదు. షెడ్యూల్ ప్రకారం చుట్టు పక్కల ప్రాంతాల నుండి వికలాం గులు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి వస్తున్నారు. తీరా వచ్చిన తరువాత శుక్రవారం తిరిగి వెళ్లేందుకు మరలా తిప్పలు పడుతున్నారు. ఇది చాలా దారుణమని ఇప్పుడు సదరం క్యాంపు ఎందుకు జరగడం లేదో ఇప్పుడు వాయిదా వేసినవి ఎప్పుడు జరుగుతాయో తెలియక వికలాంగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా వెరిఫికేషన్ గురించి తగిన సమాచారం అధికారులు ఇవ్వవలసినదిగా స్వయంశక్తి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం, జగ్గయ్యపేట నియోజకవర్గం అధ్యక్షులు వడ్లమూడి ఉమామహేశ్వరరావు, సెక్రటరీ విజయలక్ష్మి డిమాండ్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

టిడిపి నేతలపై చర్యలు తీసుకోవాలి

భయభ్రాంతులకు గురి చేశారన్నారు. అంతేగాక ఎన్నికల అధికారులను అక్కడి నుంచి బయటకు వెళ్లిపోవాలని హుకుం జారీ చేశారన్నారు. పిడిఎఫ్ అభ్యర్థి ఏజెంట్లు అయిన హరిప్రసాద్, అరుణలను ప్రలోభాలు పెట్టడానికి ప్రయత్నించి విఫలమయ్యారన్నారు. టిడిపి నాయకులు లింగపల్లి మోహన్‌రావు, పాల మాధవ్, వి శ్రీనివాసరావు, యేదుపాటి రామయ్య, గుర్రం కొండ ఆర్ట్సి ట్రైనింగ్ కళాశాలలోని 79, 79ఎ, 84 బూత్‌లలోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యానికి దిగారన్నారు. ఈ దౌర్జన్యాలను పోలింగ్ స్టేషన్ నిర్వహణాధికారులు, ఏజెంట్లు గట్టిగా ఎదుర్కోవడంతో అక్కడి నుంచి టిడిపి నేతలు వెళ్లిపోయారన్నారు. 79ఎ పోలింగ్‌స్టేషన్‌లో పిఒ సమక్షంలో ఉన్న బ్యాలెట్ పేపర్లను బలవంతంగా లాక్కున్నారన్నారు. పోలింగ్ స్టేషన్లకు ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పని చేయకుండా వాటి వైర్లను తెంచే ప్రయత్నం చేశారన్నారు. చివరకు పోలింగ్ కేంద్రాల తలుపులు మూసివేసి దొంగ ఓట్లు వేసుకునే ప్రయత్నం చేశారన్నారు. టిడిపి నేతలను ప్రశ్నించి ఎదుర్కొనే ప్రయత్నం చేసిన ఈసా విజయలక్ష్మీ అనే మహిళా ఏజెంట్‌ను దారుణంగా దుర్భాషలాడారన్నారు. టిడిపి నేతలు చేసిన దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలపై సమగ్రమైన విచారణ జరిపించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.వెంకట్రావు, ఇ.వి.నారాయణ, ఐద్వా నగర అధ్యక్షురాలు కె.శేషమ్మ, ఉపాధ్యక్షురాలు విక్రం లక్ష్మి, కెవిపిఎస్ నగర నాయకులు సుదర్శన్, కొండప్రాంత అభివృద్ధి కమిటీ నాయకులు కె.సూరిబాబు, రిటైర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోటేశ్వరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అప్పల నరసమ్మ, సిఐటియు నాయకులు ఎస్. సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై శిక్షణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వాసవ్య మహిళా మండలి, ది లీవ్ లవ్ లాఫ్ ఫౌండేషన్, హెచ్ఎఎల్ లిమిటెడ్ సికె బిర్లా గ్రూపు వారు సంయుక్త ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలంలో చేపట్టిన కమ్యూనిటీ మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు మానసిక ఆరోగ్యం మీద కెపాసిటీ బిల్డింగ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కిలేశపురం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రామారావు మాట్లాడుతూ పది నెలల కాలంలో మండలంలో 12 మంది మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య బారిన పడ్డారని తెలిపారు. మండలంలో 450 మందిని గుర్తించి వారికి మానసిక ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కల్పించి అవసరమైన వారికి ప్రభుత్వం నుండి ఉచిత వైద్యం అందేలా చూసామని తెలిపారు. నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే ప్రకారం 10.6 శాతం భారత జనాభా మానసిక అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో జరుగుతున్న మొట్టమొదటి కమ్యూనిటీ మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని మనమందరం కలిసికట్టుగా విజయవంతం చేద్దామని కోరారు. భారత ప్రభుత్వం వారు చేపట్టిన టెలి మానస్ 14416 నెంబర్‌కు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు 24/7 పొందొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంటల్ హెల్త్ ప్రాజెక్ట్ సిబ్బంది, అంగన్వాడీ సూపర్వైజర్లు రమాదేవి, జహేదా, మాధవి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఎక్సైజ్ స్టేషను పరిధిలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు నిర్వహించి బెల్టు దుకాణాల్లో మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. గంపలగూడెం మండలం దుంది రాలపాడులో దుగ్గిదేవర నరసింహారావు వద్ద 8, అదే గ్రామంలో తేనేటి నాగోజీ నుంచి ఏడు మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఊటుకూరులో షేక్ లాలూ వద్ద 6 మద్యం సీసాలు లభ్యమైనట్లు కూడా తెలిపారు.

వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా సృజనాత్మకత వెలికితీత

- పలుచోట్ల ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు



గుడివాడలోని విశ్వవిజ్ఞాన్ స్కూల్‌లో...



ఉయ్యూరులో...



ఉంగుటూరులో..

ప్రజాశక్తి-గుడివాడ : విద్యార్థుల్లో దాగి వున్న సృజనాత్మకను బయటకు తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని విశ్వవిజ్ఞాన్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.రాంబాబు. ఉషోదయ పాఠశాల అధినేత తుమ్మల రత్నలు అన్నారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక విశ్వవిజ్ఞాన్ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ అండ్ కాఫ్ట్స్ ఎక్స్పో ప్రదర్శనలను తిలకించి విద్యార్థుల నుండి వివరాలను రాంబాబు, తుమ్మల రత్నలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన జియో స్టేషనరీ శాటిలైట్, సోలార్ పవర్డ్ వర్టికల్ అండ్ కాంపోజిట్ ఫార్మింగ్, ప్రపంచంలోని ఏడు వింతలు, రెస్పిరేటరీ సిస్టమ్స్, పర్యావరణనికి కావలసిన సూచనలతో కూడిన నమూనాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.భారతీ రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని ఏజీఅంఆర్ఎస్ఎస్ కళాశాల సైన్స్ విభాల ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ఎం శివనాథ్ మాట్లాడుతూ సైన్స్ రంగానికి సీవీ రామన్ చేసిన కషి ఎనలేనిదని, కాంతి వెదజల్లే పరిశోదన నుంచి ఎక్స్ కిరణాల, సముద్రపు రంగుల వరకు రామన్ భారతదేశ కలను సైన్స్, టెక్లో అగ్రగామిగా నిలి పారన్నారు. ఈసందర్భంగా క్విజ్, పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించి విజేతలకు కళా శాల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, అధ్యాపకులు సుభాషిణి, నాగేశ్వరరావు, శ్రీనివా సరావు, గిరిప్రసాద్, కిషోర్, బ్యూలా రంజని, కిరణ్మయి తదితరులు బహుమతులు అందచేశారు.

అలాగే నారాయణస్కూల్లో జాతీయ సైన్స్ డే పురస్కరించుకుని నిర్వహించిన సైన్స్ ఎక్స్పోలో విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొని వైజ్ఞానికి అంశాలను ప్రదర్శించారు. ఈకార్యక్రమానికి సుధీర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ నూకల వంశీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మా ట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించి సైన్స్ ఎక్స్పోలో పలు అంశా లు అందరిని ఆకర్షించాయి. ఆరి రాజేశ్ కుమార్, ఏవో ప్రసన్న, డీన్ నాగేంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ రత్నజ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం మోపిదేవి మండలం వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు తమ ప్రావీణ్యాలతో ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించి అతిథులకు వివరించారు. నీటిలో నుండి ఆక్సిజన్ ని హైడ్రోజన్ ను వేరు చేయడం ప్రక్రియను పదో తరగతి విద్యార్థి కొమ్మూరు వెంకట్ వివరించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు లంకే సుభాషిణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : సైన్స్ డే అనేది విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు సహాయపడే ఒక వేదిక అని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ యనమదల వరప్రసాద్ అన్నారు. సైన్స్ డే సందర్భంగా తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రయోగశాలలో వరప్రసాద్ పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ డైరెక్టర్ డాక్టర్ కుర్ర రాజశేఖరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జి వి ఎస్ కే వి ప్రసాద్, డీన్ డాక్టర్ సిహెచ్ శాంతి రాణి, ఆర్ఎన్‌డిడీన్ జి సాగర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : స్థానిక ఎ.ఎ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ (ఇం.మీ.) స్కూల్లో 38వ జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన జంగం సునీల్ కుమార్, (అండర్ సెక్రటరీ సి.బి.ఎస్.ఇ చెన్నై) విద్యార్థులను ఉద్దేశించి శాస్త్ర సాంకేతిక విద్య ఆవశ్యకతను, సైన్స్ పట్ల ఆసక్తిని కనబరచేవిధంగా విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు జంగం మోహన్ రావు, ఎస్. పరంధామయ్య, సోసైటీ వైస్ ప్రెసిడెంట్ వెంకట కష్ణారావు పాల్గోన్నారు.



కెయూ లో సైన్స్ దినోత్సవం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : సైన్స్‌లో రోజు రోజు కు విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని అని రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరావు పేర్కొన్నారు. ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యములో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విదేశీయులకు ధీటుగా భారతీయులు శాస్త్రవేత్తలు ఎందరో ఆవిష్కరణలు చేశారని అందులో సర్ సివి రామన్ అగ్రగణ్యులు అని చెప్పారు.ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత సివి రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, రసాయన శాస్త్ర విభాగ అధిపతి డా. సుజాత, పలువురు ఆచార్యులు, సహాయ ఆచార్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రశ్నించే తత్వం సైన్స్ నుంచే పుట్టింది

ప్రజాశక్తి-గన్నవరం : ప్రశ్నించే తత్వం సైన్స్ నుంచి పుట్టిందని, ప్రతి ప్రశ్నలు అనుమానాలు ఉంటే వాటిని ప్రశ్నించడం ద్వారా నివత్తి చేసుకోవాలని వికేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం వికేఆర్ కళాశాలలో సైన్స్ డే వేడుకలు జరిగాయి. శ్రీనివాస రావు మాట్లాడుతూ.. సైన్స్ ప్రయోగాలు దేశ ఉన్నతికి ఉపయోగపడు తున్నట్లు చెప్పారు. సైన్స్ వల్లే విజ్ఞానం పరిణవిల్లుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

సాంకేతిక లోపంతో విమానం అత్యవసర ల్యాండింగ్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం విమానాశ్రయం నుంచి వైజాగ్ బయలుదేరిన ఇండిగో విమానంలో సాంకేతిక లోపం రావడంతో అత్యవసరంగా ఎయిర్ పోర్ట్‌లో విమానాన్ని లాండింగ్ చేసిన సంఘటన శుక్రవారం జరిగింది. దీనికి సంబంధించి వివరాలకు వెళితే... ఉదయం 7:30 గంటలకు చెన్నై నుండి గన్నవరం విమానాశ్ర యానికి చేరుకుని ఇండిగో విమానం వచ్చింది. విమానంలో మొత్తం 54 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, ఇతర ప్రముఖులున్నారు. గన్నవరం నుంచి విమానం వైజాగ్ కి వెళ్ళడానికి గాల్లోకి ఎగిరింది. విమానం ఆకాశంలో ఉండగా ఇంజన్లో సాంకేతిక లోపం రావడంతో పైలెట్లు గమనించారు. వెంటనే అత్యవసర ల్యాండింగ్ కు గన్నవరం ఎయిర్పోర్ట్ కు సమాచారం ఇచ్చారు. ఇక్కడి అధికారులు అనుమతి ఇవ్వడంతో విమానాన్ని దించారు. ఒక్కసారిగా విమానంలో గాల్లోకి వెళ్లిన తర్వాత సాంకేతిక లోపం అని తెలియడంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళన చెందారు. విమానాశ్రయంలో ల్యాండింగ్ అవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. విమానంలో సాంకేతిక లోపాన్ని సరిచేయడానికి ఇంజనీర్లు రంగంలోకి దిగారు. ప్రయాణికులను వేరే మార్గంలో పంపించారు. గన్నవరం విమానాశ్రయంలోని ఇండిగో విమానానికి రిపేర్లు చేస్తున్నారు.

సిసి కెమెరాల పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ రూరల్ మండలంలోని దొండపాడు గ్రామం నిఘానేత్రంలో ఉండేలా అనేక చర్యలు తీసుకున్నట్లు తాలుకా పోలీసు స్టేషన్ ఎస్ఐ ఎన్.చంటిబాబు తెలి పారు. శుక్రవారం రూరల్ మండలంలోని మల్లాయపాలెం క్రాస్ రోడ్, మోటూరు క్రాస్ రోడ్‌లో ఉన్న సిసి సిసి కెమెరాలను ఎస్ఐ చంటిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ణా జిల్లా ఎస్‌పి ఆర్.గంగాధరరావు ఆదేశాల మేరకు గుడివాడ డియస్‌పి ధీరజ్ వినీల్ ఆధ్వర్యంలో గుడివాడ రూరల్ సిఐ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు పర్యవేక్షణలో మోటూరు రోడ్డులో 20 నిఘానేత్రాలు ఏర్పాటు చేశామన్నారు. వీటి వలన దొంగతనాలు, ఉమెన్ మిస్సింగ్, హిట్అండ్‌రన్ కేసులు పట్టుకునేందుకు ఉపయోగపడతాయన్నారు. ఇటీవల మోటూరు గ్రామానికి చెందిన ఒక వివాహిత కుటుంబ కలహాల నేపథ్యంలో అదశ్యం అవడం జరిగిందన్నారు. మోటూరు క్రాస్ రోడ్స్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సహాయంతో ఆచూకీ తెలుసుకుని ఆమెను బంధువులకు అప్పగించామన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎస్వీఎల్ క్రాంతి జూనియర్ కళాశాలలో2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు నూరు శాతం హాజరైన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. శుక్రవారం కళాశాల వద్ద జరిగిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు నూరు శాతం హాజరైన 28 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ,2720 చొప్పున నగదు అందజేశారు. ఇందులో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 17 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు 11 మంది ఉన్నారు. వీరికి బహుమతులు అందజేసి ప్రతి ఒక్కరూ శనివారం నుంచి జరిగే పబ్లిక్ పరీక్షలను మంచిగా రాసి మంచి మార్కులు సాధించాలని కళాశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



మోటారు వాహనాల చట్టం ఉల్లంఘిస్తే

నేటి నుండి భారీగా జరిమానాలు

ప్రజాశక్తి-గన్నవరం : మార్చి ఒకటో తేదీ.. వాహనదారులకు గుర్తుండిపోయే రోజు... నిబంధనలు పాటించకుండా వాహనం నడిపితే.. జరిమానాల దెబ్బకు గూబ గుయ్యిమనడం ఖాయం.. ఇది బంపర్ ఆఫర్.. అంటున్నారు ట్రాఫిక్ పోలీసులు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు అనుసరించి ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమీషనర్ ఎస్ వి.రాజశేఖర్ సూచన మేరకు నగర ట్రాఫిక్ విభాగం ది 01-03-2025 నుండి ప్రకారం నూతన మోటారు వాహన చట్ట నిభంధనల ప్రకారం మోటారు వాహన చట్ట ఉల్లంఘనలపై పెంచిన జరిమానాలు విధించబడునని శుక్రవారం కొత్త ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా సవరించబడిన జరిమానాలు మోటార్ వాహన చట్ట నిభందనలు ఉల్లంఘించిన వారిపై పెంచిన జరిమానాలు విధించబడునని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను అన్ని పోలీస్ స్టేషన్లకు పంపారు. నూతనంగా సవరించబడిన జరిమానాలు పరిశీలిస్తే..

- హెల్మెట్ ధరించ కుండా వాహనము నడిపినచో నిన్నటి వరకు 150 జరిమానా విధించారు. దానిని సెక్షన్ 194 (8) ప్రకారం1000 కి పెంచారు. వెనుక కూర్చున్న వ్యక్తికి (పిలియన్) రూ.1000 జరిమానా విధించనున్నట్టు పేర్కొన్నారు.



- ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ లేకుండా వాహనము నడిపినచో సెక్షన్ 196 (2) ప్రకారం

- మొదటిసారి నేరం అయితే రూ.2000, రెండవ సారి నేరం అయితే రూ.4000 జరిమానా వేస్తారు.

- లైసెన్స్ లేకుండా వాహనములు నడిపినచో సెక్షన్ 181 ప్రకారం 5000 జరిమాను విధిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

- పొల్యూషన్ ధ్రువ పత్రము లేకుండా వాహనములు సడిపినచో సెక్షన్ 190 (2) ప్రకారం 1500 జరిమానా వేస్తారు.

- వాహనం డ్రైవింగ్ చేసేటప్పుడు చేతితో పట్టుకున్న కమ్యూనికేషన్ పరికరాల (సెల్ ఫోన్) ఉంటే రూ.1500 మొదటిసారి అయితే 1500, రెండవసారి అయితే రూ.10,000 జరిమానా విధిస్తారు.

- ఆటోలు నడిపేవారు యూనిఫాం లేకుండా వాహనములు (ఆటో) డ్రైవింగ్ చేస్తే సెక్షన్ 177 ప్రకారం మొదటిసారిగా 150 రూపాయలు, రెండవసారి అయితే 300 జరిమానా విధిస్తారు.

సీట్ బెల్టులు ధరించ కుండా వాహనములు (కార్లు) నడిపినచో 194బి (1) ప్రకారం (ఏ) రైడర్ రూ.1000, (బి) కో ప్రయాణీకుడు రూ 1000 వేస్తారు.

- వాహనములు రిజిస్ట్రేషన్ లేకుండా, ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా రిజిస్టేషన్ రెన్యువల్ యొక్క పునరుద్ధరణ చేయ కుండా వాహనం నడిపినచో మొదటి నేరంగా 2000, రెండవసారి అయితే 5000 జరిమానా విధిస్తారు.

- అతి వేగముగా వాహనము నడిపినచో 1000, ట్రిప్పల్ రైడింగ్ కి 1000, రేసింగ్ మరియు వేగం యొక్క ప్రయత్నాలు రూ 5000 మొదటి నేరం కింద, రూ 10,000 రెండవ నేరంకింద విధిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఈ విషయంను వాహన దారులు గమనించి నూతన మోటార్ వాహన చట్ట సవరణ నిబందనలు జి.ఓ.నెం.21 ప్రకారం పాటించాలని పోలీసులు తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వాహన దారులు, ద్వి చక్ర వాహనాలు నడిపేవారు చాలా జాగ్రత్తగా ఉండాల్సిన రోజులు వచ్చాయి. నిబంధనలు పాటించకుండా రోడ్డెక్కితే పోలీసులకు దొరకడం, జరిమానాల మోత మోగడం ఖాయమని అంటున్నారు.



డాక్టర్ తారక ప్రసాద్ దంపతులను శాలువా, బొకేతో సత్కరిస్తున్న ఇఎస్ఐ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జ్యోతి, డాక్టర్ పద్మ, డాక్టర్ సుబ్బారెడ్డి

ఇఎస్ఐ ఆర్ఎంఒ డాక్టర్ తారక ప్రసాద్‌కు ఆత్మీయ సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ గుణదల ఇఎస్ఐ హాస్పిటల్ సివిల్ సర్జన్, ఆర్ఎంఒ డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. డాక్టర్ తారక ప్రసాద్ సుదీర్ఘకాలం ఇఎస్ఐ హాస్పిటల్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. సివిల్ సర్జన్ అనస్తటిస్ట్‌గా వేలాది మంది ఆపరేషన్లకు ఎనస్తీషియా సేవలందించారు. డ్రాయింగ్ అండ్ డిస్పాచ్‌మెంట్ విభాగం (డిడిఒ) అధికారిగా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. కొంతకాలం రాజమండ్రి ఇఎస్ఐ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్‌గా పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా, ఎపి ఇన్స్యూరెన్స్ మెడికల్ సర్వీసెస్ (ఎపి ఐఎంఎస్) గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) విజయవాడ సంయుక్త కార్యదర్శిగా, ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్తేసియా లోజిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా, రాష్ట్ర అకడమిక్ చైర్మన్‌గా, ఎస్‌సి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, ఇండియన్ అంబేద్కరిస్ట్స్ డాక్టర్స్ ఫెడరేషన్ నేషనల్ జనరల్ కౌన్సిల్ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. గుణదల ఇఎస్ఐ హాస్పిటల్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ (ఆర్ఎంఒ) ఉంటూ ఉద్యోగ విరమణ చేశారు. ఈ బాధ్యతల్లో ఆయన అంకితభావంతో పనిచేసి హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేశారు. ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనను పలువురు సత్కరించి అభినందనలు తెలిపారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఇఎస్ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జ్యోతి, డాక్టర్ జాన్సన్, డాక్టర్ పద్మ, డాక్టర్ వర్మ, డాక్టర్ సుబ్బారెడ్డి, ఇంకా పలువురు వైద్యులు, నర్సింగ్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు తారక ప్రసాద్ దంపతులను పుష్పగుచ్ఛం, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎస్ఎంసి) ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ కుమార్, విజయవాడ ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.వి.రావు, పిసిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.భీమేశ్వర్, అనస్తీషియా విభాగం అధిపతి డాక్టర్ వినయ్, డాక్టర్ మూర్తి, డిజిపి కార్యాలయం ఎస్‌పి డాక్టర్ కె.వి.శ్రీనివాస్ (కన్ఫార్డ్ ఐపిఎస్), డాక్టర్ దుర్గా ప్రసాద్ తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

14 మంది ఎస్‌జిటిల నియామకం

ప్రజాశక్తి - గంపలగూడెం : మార్చి 1వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్షలు జరుగుతున్నట్లు గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు చెప్పారు. ఈ పరీక్షలు స్థానిక జూనియర్ కళాశాలలో జరుగుతాయని అందులో మండలంలో ఉన్న పలు కళాశాల విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు అయినట్లు చెప్పారు. అందులో భాగంగా మండల పరిషత్ ఉపాధ్యాయులను (ఎస్‌జిటి) లను14 మందిని నియమిస్తూ, ఉత్తర్వులు జారీ చేసినట్లు నరసింహారావు వివరించారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

ప్రజాశక్తి - మైలవరం : నేటి నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయా కళాశాలల చీఫ్ సూపరిండెంట్ లు శుక్రవారం తెలిపారు. వివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 227 మంది ఫస్ట్ ఇయర్, 227 మంది సెకండ్ ఇయర్, లిటిల్ ఫ్లవర్‌లో ఫస్ట్ ఇయర్ 134 ,సెకండ్ ఇయర్126 మంది, ఎస్వీఆర్ జి ఈ లో ఫస్ట్ ఇయర్ 194, సెకండ్ ఇయర్ 188 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు

జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను ప్రభుత్వ, ప్రయివేటు విద్యాలయాల్లో విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. సైన్స్ ప్రయోగాలను చేసి చూపించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు చేసిన సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆలోచింపజేశాయి.

ప్రజాశక్తి - మైలవరం : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మైలవరం వివేకానంద స్కూల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్ ఎం.శ్రీనివాసరావు, పి.రాజారెడ్డి మాట్లాడారు. విద్యార్థులు తయారు చేసిన వాటర్ ఫౌంటెన్, చంద్రయాన్ 3, వర్కింగ్ మోడల్, హార్ట్, లంగ్స్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఫుట్ స్టెప్ పవర్ జనరేషన్, ఆల్ ఇన్ వన్ ఫార్మర్ రోబోట్, ఆల్కహాల్ డిటెక్టర్, ఫ్యూచర్ జనరేషన్ అంబులెన్స్, ఫైర్ అయినప్పుడు ఎలా ఆపాలో మొదలైన ప్రదర్శనలు పలువురిని ఆకర్షించాయి. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం గీతాంజలి హైస్కూల్, నారాయణ హైస్కూల్ నందు సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. గత ఇరవై రోజులుగా విద్యార్థులు వివిధ రకాల పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి హైస్కూల్ కరెస్పాండెంట్ కె.కోటిరెడ్డి, ప్రిన్సిపాల్ మల్లికార్జున రెడ్డి, నారాయణ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఉయ్యూరు రాధాకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** ఆయా పాఠశాలలో సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాగార్జున, శ్రీనిధి, సిద్ధార్థ, భాష్యం, గీతమ్స్, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, లక్ష్మీపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్సు ఉత్సవాలను నిర్వహించారు. **వత్సవాయి :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రధానోపాధ్యాయుడు చిత్రాల వెంకటేశ్వరావు ప్రారంభించారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు అజ్మీరు శ్రీనివాసరావు మాట్లాడారు. జీవ శాస్త్రానికి సంబంధించిన బొమ్మలను 10వ తరగతి విద్యార్థులు గీసి రంగులతో అలంకరించారు. మొదటి ద్వితీయ స్థానాలు వచ్చిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ ప్రసాద్, డి.శ్రీనివాస్, షేక్.జాన్ రేవతి, నాగలక్ష్మి, కె.నాగలక్ష్మి, పిచ్చేసరమ్మ, ఉమా, పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** కొండ పల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా శుక్రవారం స్థానిక క్రాంతి హైస్కూల్‌లో సభ నిర్వహించారు. సభకు జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కొండపల్లి జెవివి గౌరవా ధ్యక్షులు డాక్టర్ మామిడి శీతారామారావు, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు కే శ్రీనివాస్, జి. మురళీధర్, జెవివి జిల్లా అధ్యక్షులు వి మురళీమోహన్ పాల్గొని ప్రసంగించారు. సభా ప్రారంభానికి ముందు జనవిజ్ఞాన వేదిక పతాకాన్ని డాక్టర్ శీతారామారావు ఎగురవేశారు. సీతారామారావు, కె.శ్రీనివాస్, జి.మురళీధర్, వి.మురళీమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు చింతా శోభన్ కుమార్, బి.రవి మ్యాజిక్ ప్రదర్శన ద్వారా విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు విద్యార్థులతో చెప్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** నిమ్రా ఫార్మసీ కళాశాలలో జాతీయ సైన్స్‌డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్ మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మోహన్ కృష్ణ, సిబ్బంది చంద్రశేఖర్ నాయక్, శ్రీకళ, వెంకట కుమారి పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని తపోవన్ ప్రైవేటు విద్యాలయంలో నర్సరీ నుండి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచడం కోసం సైన్స్ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పారామౌంట్ వ్యవస్థాపకులు వెనిగలా సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సైన్స్ నైపుణ్యాన్ని వెలికి తీయడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మందాడపు సుధీర్ మాట్లాడుతూ ఎనిమిది వందల ప్రాజెక్టులను విద్యార్థులు తయారు చేశారని అన్నారు. వీటిలో సైన్స్‌తో పాటు రోబోటిక్స్, కోడింగ్‌ల తయారే ప్రత్యేక ఆకర్షణగా ఈ ఎగ్జిబిషన్‌లో ముందు భాగంలో ఉందన్నారు. విద్యార్థుల ప్రతిభకు క్లాసుల వారికి మంచి ప్రాజెక్టు తయారు చేసిన ఇద్దరు విద్యార్థులకు బహుమతులను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తపోవన్ ప్రైవేటు విద్యాలయం డైరెక్టర్లు మందాడపు రాధాకృష్ణ, మందాడపు శ్రీనివాసరావు, ప్రైవేట్ స్కూల్స్ విద్యా సంస్థల యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కొమ్మరగిరి భరద్వాజ, జగ్గయ్యపేట కార్యదర్శి షేక్ కాలేషా, పెద్ద ఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **భవానీపురం :** విద్యాధరపురంలోని దళవాయి సుబ్బరామయ్య నగరపాలక సంస్థ (డిఎస్ఎం) స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా దళవాయి సుబ్బరామయ్య నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వివిధ ప్రదర్శనలతో అత్యంత ఆసక్తికరంగా నడిచింది. పాఠశాలలో జరిగిన సైన్స్ దినోత్సవ వేడుకలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాతంగి కోటయ్య అధ్యక్షత వహించారు. విద్యార్థులు సైన్స్‌కు సంబంధించి వివిధ మోడల్స్, చార్ట్స్, ప్రయోగాలను విద్యార్థుల ముందు చేసి చూపించారు. అస్తిపంజరం నమూనాని ఒక్కొక్క శరీర అవయువం పనిచేసే విధానాన్ని విద్యార్థులు వివరించారు. సమీకృత ఆహారం, విటమిన్స్ శరీరానికి ఎలా ఉపయోగపడతాయి, సైన్స్ యొక్క ఉపయోగాలు, సివి రామన్ సైన్స్ ఎఫెక్ట్ కనుగొన్న ప్రత్యేక ఈ దినోత్సవం గురించి విద్యార్థులు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగా మాట్లాడుతూ విజ్ఞానంతోనే నేడు మనం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నాం. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి సాంకేతికంగా సాధించి మనం పూర్తిగా రోబో టెక్నాలజీ వైపు కూడా వెళ్ళటానికి పరిశోధనలు జరుగుతున్నాయి. అన్ని రంగాల్లో ఈ పరిశోధన కారణంగా నేడు మానవుని జీవితం ఎంతో సుఖమయంగా మారిందన్నారు. పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు ప్రసాద్, శివపార్వతి, నాగరాజు, అన్నపూర్ణ సైన్స్ ప్రయోగాల గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. **వీరులపాడు :** మండలంలోని పొన్నవరం గ్రామంలో ఉన్న ఇంటర్నేషనల్ ఏకత్వ పాఠశాల డైరెక్టర్ డా.అమరనేని మనోజ్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన అకాడమిక్ ఫెయిర్ అందరినీ ఆకట్టుకుంది. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి పాల్ కెనడీ మాట్లాడుతూ...విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాలపై సరైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు తయారు చేసిన పలు ప్రాజెక్టులను పరిశీలించి, వాటి పని తీరు, ఉపయోగాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు అడపా నాగ సూర్యావతి, డైరెక్టర్ అమరనేని సింధూర, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.



మైలవరంలో విద్యార్థుల ప్రదర్శనలు



భవానీపురంలో విద్యార్థుల ప్రదర్శనలు



వీరులపాడులో చిన్నారుల ప్రదర్శనలు



ఇబ్రహీంపట్నంలో జెవివి సభ

2029 జాతీయ క్రీడల నిర్వహణ ఎపికి ఇవ్వండి

ఐఒఎ అధ్యక్షురాలు పిటి ఉషకు శాప్ చైర్మన్ రవినాయుడు వినతి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ క్రీడలను నిర్వహించాలనే బలమైన ఆకాంక్షతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉన్నారని, 2029లో జరిగే 40వ జాతీయ క్రీడలను ఏపీకి కేటాయించే విషయంలో సహకరించాలని ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, రాజ్యసభ ఎంపీ పి.టి.ఉషను శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు. ఏపీకి సంబంధించిన క్రీడాంశాలపై విజయవాడలోని హెూటల్ నోవాటెల్‌లో వారిరువురూ శుక్రవారం భేటీ అయ్యారు. తొలుత ఆమెను శాప్ చైర్మన్ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ నుంచి సహాయసహకారాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో ఎథ్లెటిక్స్ క్రీడాకారులు రాణించే విధంగా తమ సూచనలు, సహాయసహకారాలు అవసరమని కోరారు. పి.టి.ఉష బదులిస్తూ రానున్న 40 జాతీయ క్రీడలను ఏపీకి కేటాయించే విషయంలో పూర్తిసహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆమె సానుకూల స్పందన పట్ల శాప్ చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.

వెయిట్ లిఫ్టర్ సత్యజ్యోతికి అభినందన : విజయనగరానికి చెందిన క్రీడాకారిణి టి.సత్యజ్యోతి విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్ రవినాయుడిని శుక్రవారం



మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకూ ఉత్తరాఖండ్‌లో జరిగిన 38వ జాతీయ క్రీడాపోటీల్లో వెయిట్ లిఫ్టింగ్ 87 ప్లస్ కేటగిరీలో బ్రాంజ్ మెడల్ సాధించినట్లు శాప్‌చైర్మన్‌కు వివరించారు.